http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

బుధవారం 17 డిసెంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



### ఏ బిల్లునూ ఇష్టారాజ్యంగా
# మార్చకూడదు


- ఎవరైనా వ్యక్తిగత అభిలాష, పక్షపాతం, స్వేచ్ఛ ఆధారంగా చట్టాలు చేయకూడదు
- గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ ఇచ్చే జీ- రామ్- జీ పథకాన్ని రద్దు చేసి కొత్త బిల్లుతో భర్తీ చేయడం అన్యాయం
- గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశంలోని కోట్లాది కుటుంబాలకు రక్షణ కవచం.
- కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వాద్రా

## మావోయిస్టు హింసాత్మక ఘటనలు 89శాతం తగ్గుముఖం



- కేంద్ర మంత్రి నిత్యానంద్ రాయ్
- 2010లో గరిష్టంగా 1,936 ఘటనలు నమోదవగా.. 2025 నాటికి 222కు చేరాయి
- వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు తీసుకువచ్చిన జాతీయ విధానం-కార్యచరణ ప్రణాళిక సమర్థవంతంగా అమలవుతోంది
- గిరిజన, మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం మావోయిజం మూల కారణాలను పరిష్కరించింది

## ఆస్ట్రేలియా తరహాలో భారత్‌లోనూ కాల్పులు జరిగే అవకాశం



- ఇంటెలిజెన్స్ హెచ్చరిక
- ఆస్ట్రేలియాలోని బాండీ బీచ్‌లో తండ్రీకొడుకుల కాల్పులు, 16 మంది మృతి
- ఐసిస్ భావజాలంతోనే ఈ దాడికి పాల్పడినట్లు నిర్ధారణ
- భారత్‌లో న్యూ ఇయర్ వేడుకల లక్ష్యంగా దాడులు జరగొచ్చని నిఘా వర్గాల హెచ్చరిక
- దాడికి పాల్పడిన ఉగ్రవాదులు భారత పాస్‌పోర్టులు వాడినట్లు వెల్లడి
- గోవా వంటి పర్యాటక ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని సూచన

### 9 కేంద్రీయ, 16 నవోదయ విద్యాలయాలను
# మంజూరు చేయండి



- కేంద్రానికి రేవంత్ విజ్ఞప్తి
- దిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన
- కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ
- 4 లక్షల మందికి మెరుగైన విద్య అందుతుంది
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎస్ఆర్బీఎం పరిధి నుంచి తొలగించాలి
- తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సోనియాకు అందించిన సీఎం
- ఐఐఎం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తాం

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి దిల్లీ పర్యటనలో ఉన్నారు. కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎస్ఆర్బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?తో సీఎం సమావేశమయ్యారు. తెలంగాణలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించాలని రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. దిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. ఈ భేటీలో తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణలో 105 యంగ్ ఇండియా - మిగతా3లో



### ప్రధాని మోదీతో భేటీ విషయాలను
# లీక్ చేసిందెవరు

- ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం
- మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయి
- ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారు
- ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారు

ఢిల్లీ

ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీ వేదికగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. - మిగతా3లో




# థాయ్-కంబోడియా సరిహద్దు వివాదం..

- తీవ్రమవుతున్న ఘర్షణలు.. థాయ్‌లాండ్ కీలక డిమాండ్
- కాల్పుల విరమణపై ముందు కంబోడియానే ప్రకటించాలని థాయ్‌లాండ్ డిమాండ్
- తమ భూభాగంపై కంబోడియానే దాడికి పాల్పడిందని ఆరోపణ
- సరిహద్దు ఘర్షణల్లో ఇప్పటివరకు 32 మంది మృతి
- దాదాపు 8 లక్షల మంది ప్రజలు నిరాశ్రయులుగా మారిన వైనం

### మా ఆదివాసీ దేవుళ్ల జోలికొస్తే
# ఊరుకునేది లేదు

- మంత్రి సీతక్క హెచ్చరిక
- రెండు విడతల పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయన్న మంత్రి
- ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిందన్న సీతక్క
- పూర్తిస్థాయి నిధులు గ్రామాలకు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించినట్లు వెల్లడి
- సమ్మక్క-సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి

హైదరాబాద్

మా ఆదివాసీ దేవుళ్ల జోలికి వచ్చినా, మా అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినా ఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ, సమ్మక్క-సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను - మిగతా3లో





## మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు

- గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై రాహుల్ గాంధీ ఆగ్రహం
- రాహుల్ గాంధీ ఆలోచనలు, పేదల హక్కులు మోదీకి నచ్చవని వ్యాఖ్య
- ● ఈ పథకాన్ని బలహీనపరచాలని పదేళ్లుగా చూస్తున్నారని ఆరోపణ
- గాంధీజీ గ్రామ స్వరాజ్యం ఆలోచనలకు ప్రతిరూపమే గ్రామీణ ఉపాధి హామీ పథకం

### పంచాయతీ పోరులో
# కోవర్టుల గుబులు

- తలపట్టుకుంటున్న అభ్యర్థులు
- ప్రత్యర్థులకు ఎప్పటికప్పుడు వ్యూహాల సమాచారం
- గడిచిన రెండు దశల్లో కోవర్టుల ప్రభావంతో పరాభవం
- మూడో విడతలోనూ అభ్యర్థుల ఆందోళన




హైదరాబాద్

పంచాయతీ ఎన్నికల్లో ఇక తుదిపోరు మాత్రమే మిగిలింది. మూడు దశల్లో జరగాల్సిన ఎన్నికల్లో ఇప్పటికే రెండు విడతలు పూర్తయ్యాయి. ఆఖరి విడత ఎన్నికలకు ప్రచారానికి సైతం సోమవారం సాయంత్రంతో తెర పడింది. గడిచిన రెండు దశల ఎన్నికల ఫలితాలను గమనిస్తే, ఆఖరి విడత బరిలో నిలిచిన అభ్యర్థులకు కోవర్టుల గుబులు పట్టుకుంది. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వ్యూహ, ప్రతివ్యూహాల విషయాల పట్ల ఎంత గోప్యంగా వ్యవహరించినా ప్రత్యర్థులకు సులువుగా తెలిసిపోతున్నా యి. దీంతో వారి బలాలు, బలహీనతలతో పాటు ఇతర వ్యూహాలు కూడా ప్రత్యర్థులకు చేరుతున్నాయనే సందేహంతో అభ్యర్థులు భయాందోళనకు గురవుతున్నారు. పార్టీకి మద్దతు తెలుపుతూనే, ప్రత్యర్థులకు సమాచారమిస్తూ తమను బలహీన పరుస్తున్న కోవర్టులతో అభ్యర్థులు తలలు పట్టుకుంటు న్నారు. సొంత పార్టీలోనే ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో తెలియక అయోమయానికి గురవుతున్నారు. ఇరు వర్గాల్లోని ముఖ్యమైన వారి బలహీనతలను ఆసరాగా చేసుకొని తమవైపుకు మళ్లించికునే ప్రయత్నాలు జరుగుతున్నా, వాటిని అడ్డుకోవడం అభ్యర్థులకు కత్తిమీద సాములా మారింది. ఎప్పటికప్పుడు కోవర్టులు సమాచారాన్ని చేరవేస్తుండటంతో పోటీదారులు నిరత్సాహం - మిగతా3లో




## నేషనల్ హెరాల్డ్ కేసులో బిగ్ రిలీఫ్

- సోనియా, రాహుల్ గాంధీలకు బిగ్ రిలీఫ్ ఊరట
- నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జ్‌షీట్‌ను ఈడీ అధికారులు దాఖలు చేసిన విషయం తెలిసిందే.
- ఈ కేసును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది.
- కేవలం ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుగుతోంది

# మావోయిస్టు హింసాత్మక ఘటనలు 89శాతం తగ్గుముఖం



గత 15 సంవత్సరాల్లో వామపక్ష తీవ్రవాదానికి సంబంధించిన హింసాత్మక సంఘటనలు తగ్గుముఖం 89శాతం వరకు తగ్గుముఖం పట్టాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2010లో గరిష్ఠంగా 1,936 ఘటనలు నమోదవగా.. 2025 నాటికి 222కు చేరాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ లోక్‌సభలో ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు తీసుకువచ్చిన జాతీయ విధానం–కార్యచరణ ప్రణాళిక సమర్థవంతంగా అమలవుతోందన్నారు. పౌరులు, సిబ్బంది మరణాలు 2010లో గరిష్ఠంగా 1,005 ఉండగా.. 91శాతం తగ్గి 2025 నాటికి 95కు చేరాయని పేర్కొన్నారు. ప్రభావిత జిల్లాల సంఖ్య ఏప్రిల్ 2018లో 126 నుంచి 90కి, జులై 2021లో 70కి, ఏప్రిల్ 2024లో 38కి, ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 18, అక్టోబర్ వరకు కేవలం 11కి తగ్గాయన్నారు. ప్రస్తుతం మూడు జిల్లాలు మాత్రమే ప్రభావిత జిల్లాలుగా వర్గీకరించామన్నారు. గిరిజన, మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం మావోయిజం మూల కారణాలను పరిష్కరించిందన్నారు. మెరుగైన శాంతిభద్రతలు, భద్రతా పరిస్థితులు, మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడుల పెరుగులతో సహా మెరుగైన ఆర్థిక అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించాయన్నారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరేలా ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్రాలు సమగ్ర లొంగుబాటు–పునరావాస విధానాలను రూపొందించాయన్నారు. ఎస్ఆర్ఈ పథకం కింద లొంగిపోయిన వారి పునరావాసం కోసం రాష్ట్రాలు చేసిన ఖర్చును కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందన్నారు. పునరావాస ప్యాకేజీలో ఉన్నత స్థాయి కేడర్‌కు రూ. 5లక్షలు, క్యాడర్‌కు రూ. 2. 5లక్షల తక్షణ గ్రాంట్ ఉంటుందని కేంద్రమంత్రి తెలిపారు. ఈ స్కీమ్‌లో ఆయుధాలు, మందుగుండును అప్పగించినందుకు ప్రోత్సాహకాలు అందిస్తారన్నారు. అదనంగా నచ్చిన వృత్తి, వ్యాపారంలో శిక్షణ ఇచ్చేందుకు మూడు సంవత్సరాల పాటు నెలకు రూ. 10వేల ఉపకార వేతనం అందించే సదుపాయం కూడా ఉంటుందన్నారు. రోడ్డు నెట్‌వర్క్ విస్తరణ, టెలికమ్యూనికేషన్ కనెక్టివిటీ మెరుగుదల, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సమ్మిళితంపై ప్రత్యేక దృష్టి సారించి, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల కోసం అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని కేంద్ర సహాయ మంత్రి వివరించారు. పదేళ్లలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 656 పోలీస్‌స్టేషన్లు, ఆరేళ్లలో 377 కొత్త ప్రత్యేక పోలీస్ శిబిరాలు ఏర్పాటు చేసిన మావోయిస్టులను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు మంత్రి వివరించారు. 14,987 కిలోమీటర్ల రహదారులను నిర్మించడంతో పాటు టెలికమ్యూనికేషన్ కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు 9,118 టవర్లను ఏర్పాటు చేశామన్నారు. నైపుణ్యాభివృద్ధి కోసం 46 పారిశ్రామిక శిక్షణా సంస్థలు, 49 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రారంభించినట్లు చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించడానికి 179 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోస్టల్ శాఖ ఆయా జిల్లాల్లో బ్యాంకింగ్ సేవలతో కూడిన 6,025 పోస్టాఫీసులను ప్రారంభించిందని, భౌగోళిక రాజకీయ హింసతో అత్యంత ప్రభావితమైన జిల్లాల్లో 1,804 బ్యాంకు బ్రాంచ్‌లు, 1,321 ఏటీఎంలను ప్రారంభించారన్నారు. అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి, వామపక్ష తీవ్రవాదంతో అత్యంత ప్రభావితమైన జిల్లాల్లోని కీలకమైన ప్రజా మౌలిక సదుపాయాల లోపాలను పరిష్కరించడానికి ప్రత్యేక కేంద్ర సహాయం (%ూజాూ%) పథకం కింద నిధులను అందజేస్తున్నట్లు వివరించారు. 2017లో ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి రూ. 3,912. 98 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు.

# ఆధార్, పార్సిల్ అంటూ మహిళా టెకీని బెదిరించి రూ. 2 కోట్ల మోసం



డిజిటల్ అరెస్ట్ మోసానికి బలవుతున్న బాధితులు సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. నకిలీ అధికారుల వలలో పడి బాధితులు కోట్ల రూపాయలను నష్టపోతున్నారు. బాధితుల్లో విద్యాధికులే ఎ క్కువగా ఉండటం మరింత విచారకరం. తాజాగా బెంగళూరుకు చెందిన ఐటీ ఉద్యోగి 2 కోట్ల విలువైన ఆస్తులను అమ్ముకున్న వైనం ఆందోళన రేపుతోంది. బెంగుళూరుకు చెందిన ఒక సాఫ్ట్‌వేర్ నిపుణురాలు బబితా దాస్ డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లో రూ. 2 కోట్లు నష్టపోయింది. నకిలీ పోలీసుల డిమాండ్లను నెరవేర్చేందుకు తను ఉంటున్న ఇంటినీ, మరో రెండు ప్లాట్లను తెగనమ్ముకుంది. బాధితురాలు ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తూ, తన 10 ఏళ్ల కొడుకుతో కలిసి విజ్ఞాన్ నగర్‌లోని ఫ్లాట్‌లో నివసిస్తోంది బబితా. జూన్‌లో, కొరియర్ అధికారిగా నటిస్తున్న ఒక వ్యక్తి నుండి ఆమెకు ఫోన్ వచ్చింది. ఆమె ఆధార్ కార్డుకు సంబంధించిన ఒక అనుమానాస్పద లగేజీని తాము స్వాధీనం చేసుకున్నట్లు నమ్మించాడు. ఆ కాల్‌ను తక్షణమే ముంబై పోలీసు అధికారులుగా చెప్పుకుంటున్న మరో కేటుగాళ్లకు బదిలీ చేశాడు. అరెస్టు చేస్తామని బెదిరించి, ధృవీకరణ పూర్తయ్యేవరకు బయటకు వెళ్లకూడదని హెచ్చరించారు. మోసగాళ్లు ఒక నిర్దిష్ట మొబైల్ అప్లికేషన్‌ను ఇన్‌స్టాల్ చేయాలని బెదిరించారు. తమకు సహకరించి అలా చేయకపోతే, కొడుకువిషయంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. తాము చెప్పినట్టుగా చెల్లింపులు చేసి, ఆ తరువాత పోలీసుల ద్వారా తిరిగి పొందవచ్చని నమ్మబలికారు. దీంతో బిడ్డ భవిష్యత్తు గురించి భయపడిపోయిన ఆమె వాళ్లు చెప్పినట్టే చేసింది. తక్కువ ధరకే మలూరు లోని రెండు ప్లాట్లను , ఇటు తాను ఉంటున్న విజ్ఞాన్ నగర్ ఫ్లాట్‌ను కూడా అమ్మేసింది. తద్వారా వచ్చిన సొమ్మును ను మోసగాళ్ల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసింది. దీంతో పాటు ఆమె బ్యాంకు నుండి రుణం కూడా తీసుకుని సుమారు రూ. 2 కోట్లు మోసగాళ్లకు చెల్లించింది. ఆ తరువాత మోసగాళ్లు తరువాత డబ్బును తిరిగి పొందడానికి సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లమని చెప్పి, అకస్మాత్తుగా కాల్ కట్ చేశారు. ఆ తర్వాత యథావిధిగానే వారి ఫోన్లు స్విచ్ ఆఫ్ అయ్యాయి. దీంతో మోసపోయానని గ్రహించిన ఆమె వైట్‌ఫీల్డ్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు డిజిటల్ అరెస్ట్ స్కామ్‌పై దర్యాప్తు ప్రారంభించారు.

## థాయ్-కంబోడియా సరిహద్దు వివాదం..

ఆగ్నేయాసియా దేశాలైన థాయ్‌లాండ్, కంబోడియా మధ్య సరిహద్దు ఘర్షణలు కొనసాగుతున్న వేళ, థాయ్‌లాండ్ ఓ కీలక షరతు విధించింది. తమ భూభాగంపై దాడికి పాల్పడింది కంబోడియానే కాబట్టి, కాల్పుల విరమణను కూడా ఆ దేశమే ముందుగా ప్రకటించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు థాయ్‌లాండ్ విదేశాంగ శాఖ ప్రతినిధి మరాటీ నలితా అండమో మంగళవారం బ్యాంకాక్‌లో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. "థాయ్‌లాండ్ భూభాగంపై కంబోడియా దురాక్రమ ణకు పాల్పడింది. కాబట్టి, కాల్పుల విరమణ ఒప్పందాన్ని వారే ముందుగా ప్రకటించాలి" అని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా, సరిహద్దు ప్రాంతాల్లోని ల్యాండ్‌మైన్‌లను తొలగించేందుకు కంబోడియా చిత్తశుద్ధితో సహకరించాలని కూడా డిమాండ్ చేశారు. అయితే, థాయ్‌లాండ్ చేసిన ఈ ప్రకటనపై కంబోడియా నుంచి తక్షణమే ఎలాంటి స్పందన రాలేదు. ఇరు దేశాల మధ్య 817 కిలోమీటర్ల సరిహద్దుపై చాలాకాలంగా వివాదాలున్నాయి. ఈ క్రమంలో డిసెంబర్ 7న జరిగిన ఓ ఘర్షణతో మరోసారి దాడులు మొదలయ్యాయి. ఈ తాజా ఘర్షణల్లో ఇరువైపులా సైనికులు, పౌరులతో కలిపి ఇప్పటివరకు 32 మంది మరణించారు. సుమారు 8 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారంటూ ఇరు దేశాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. గతంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వంతో జులైలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం విఫలమైంది. గత శనివారం నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందని ట్రంప్ ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు మారలేదు. సరిహద్దుల్లో ఇంకా పోరు కొనసాగుతూనే ఉంది.

# ఆ గుడిలో వెలగపండే ప్రసాదం!

డిసెంబరు నెలలో తొలి పున్నమి వచ్చిందంటే చాలు.. గూడచి వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో వెలగపండ్లు రాశులు పోసి కనిపిస్తాయి. దైవ దర్శనం పూర్తి చేస్తున్న భక్తులందరూ ఈ రాశుల వద్దకు చేరి డజన్లకు డజన్లు కొనుగోలు చేస్తూ కనిపిస్తారు. ఎందుకంటే కర్ణాటకలోని బెళగావి జిల్లా, రామదుర్గ తాలూలోని గూడచి వీరభద్రేశ్వర స్వామి జాతరకు హాజరైన వారందరూ స్వామివారి ప్రసాదంలా వెలగపండ్లు ఇళ్లకు తీసుకెళ్లడం వాడుక. అనాది కాలపు సంప్రదాయం. పౌర్ణమితో మొదలై ఐదు రోజులపాటు వైభవంగా జరిగే ఈ జాతరలో బెళగావితోపాటు పొరుగునే ఉన్న బాగల్‌కోట, విజయపుర, హావేరి జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున వస్తూంటారు. జాతర ఐదవ రోజున ఆలయంలో జరిగే లక్ష దీపోత్సవం ఒక హైలైట్. సాంప్రదాయికంగా ఈ జాతర జరిగేది ఐదు రోజులే అయినప్పటికీ పౌర్ణమి నుంచి తరువాతి అమావాస్య వరకూ భక్తుల రాకపోకలు జోరుగానే సాగుతూంటాయి. వచ్చిన వారిలో అత్యధికులు వెలగపండ్లను ప్రసాదంగా తీసుకెళ్లడమూ కద్దు. మనమంటే వెలగపండ్లు అని పిలుస్తున్నాం కూడా కర్ణాటకలో దీనికి బోలెడన్ని పేర్లు. బేల, బలవత్తే, దంతశఠ, కపిత్థ అన్న పేర్లు వాడుకలో ఉన్నాయి ఈ ప్రాంతంలో. శాస్త్రీయ నామం లిమోనియా అసిడిసిమా. ఇంగ్లీషులో 'వుడ్ ఆపిల్'. వీరభద్రేశ్వర ఆలయమున్న రామదుర్గ ప్రాంతంలో బళువల అని పిలుస్తారు. ఈ పండ్లను తీసుకెళ్లడంతోనే జాతర పూర్తయినట్లు వీరి నమ్మకం. అందుకే ఈ జాతరకు వెలగపండ్ల జాతరని కూడా స్థానికులు పిలుస్తూంటారని ఈరణ్ణ కామన్నవర తెలిపారు.

### లారీల కొద్దీ పంట..

వీరభద్రేశ్వర స్వామి ఆలయ జాతరకు లారీల కొద్దీ వెలగపండ్లు వస్తూంటాయి. ఈ ఏడాది సుమారు 15 లారీల వరకూ పండ్లు వచ్చినట్లు సమాచారం. ఏటా సుమారు యాభై మంది వరకూ వ్యాపారులు ఇక్కడ వెలగపండ్ల విక్రయాలు సాగిస్తూంటారు. వీటిని రాశులుగా పోసుకుని అమ్ముకునేందుకు, భక్తుల అవసరాల కోసం గ్రామపంచాయతీ, జాతర కమిటీలు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాయి. జాతరకు వచ్చిన ఒక్కో కుటుంబం కనీసం ఐదారు డజన్ల వెలగపండ్లను ఖరీదు చేస్తాయని వ్యాపారి ద్యామణ్ణ నాగప్ప అమరగోళ తెలిపారు. మరి అన్ని పండ్లు ఏం చేసుకుంటారని ప్రశ్నిస్తే.. ఊళ్లో బంధు మిత్రులకు జాతర ప్రసాదంగా పంచుతారని సమాధానమిచ్చారు ఆయన. వెలగపండ్ల గుజ్జుకు బెల్లం కలిపి ఒక్కరోజు వదిలి తింటే ఆ రుచి అద్భుతం అని మనలో చాలామందికి తెలుసుకదా? ప్రసాదంగా పొందిన వారందరూ అంత మధురానుభూతి పొందాలన్నది ఈ సంప్రదాయం ఉద్దేశమేమో? ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. రామదుర్గం తాలూకాలో వెలగపండ్లు అందుబాటులో ఉండటం తక్కువ కావడం. హావేరీ, శిగ్గావి, హానగల్, గోందీ, అనవట్టి వంటి ప్రాంతాల్లో దొరికే పండ్లను వ్యాపారలు ఇక్కడకు తీసుకొస్తూంటారు. ఎప్పుడో 12వ శతాబ్ధంలో మడివాళ మాచప్ప శరణరు సందర్శించిన సందర్భంలో ఇక్కడి ప్రజలు ఎక్కువ మంది రోగాలపాలై ఉన్నారట. పోషకాలతో నిండిన వెలగపండ్లు తింటే మేలు జరుగుతుందని చెబితే ప్రజలు పట్టించుకోరని.. వీరభద్రేశ్వర ఆలయం.. జాతర వంటి ఏర్పాట్లు చేశారని ప్రతీతి. ప్రసాదంగా ఈ వెలగపండ్లు పంచడం కూడా అప్పుడే మొదలైందని చెబుతారు. అయితే ఈ కథకు సంబంధించి ఎక్కడ రాతపూర్వక ఆనవాళ్లయితే లేవు.

### పోషకాల పుట్ట...

వాస్తవానికి వెలగపండ్లు పోషకాల పుట్ట. తీపి, పులుపు రుచులతో ఉండే ఈ పండులో విటమిన్–సీ, పొటాషియం, ఫాస్ఫరస్ తదితర పోషకాలు మెండుగా ఉంటాయి. పలు రకాల ఆరోగ్య సమస్యలకు మందుగా పనిచేస్తుందని అంచనా.

## ఏ బిల్లునూ ఇష్టారాజ్యంగా మార్చకూడదు

**న్యూఢిల్లీ:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మారుస్తున్న సంగతి తెలిసిందే. ఆ పథకానికి వికసిత్ భారత్ – జీ– రామ్– జీ (గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్)) పేరును పెట్టింది. దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంటులో సోమవారం ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీలు నిరసన తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త బిల్లును తీసుకురావాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ఈ బిల్లు చట్టాన్ని బలహీనపరుస్తుందని, వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఎవరైనా వ్యక్తిగత అభిలాష, పక్షపాతం, స్వేచ్ఛ ఆధారంగా చట్టాలు చేయకూడదని ప్రియాంకా గాంధీ అన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ ఇచ్చే పథకాన్ని రద్దు చేసి కొత్త బిల్లుతో భర్తీ చేయడం అన్యాయమని ఆమె పేర్కొన్నారు. ఈ బిల్లు రైతులు, కార్మికులు, గ్రామీణ కుటుంబాల జీవనోపాధిని దెబ్బతీస్తుందని ఆమె హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లుకు వ్యతిరేకంగా బలమైన నిరసన వ్యక్తం చేస్తోంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశంలోని కోట్లాది కుటుంబాలకు రక్షణ కవచం. దానిని బలహీనపరచడం ప్రజల హక్కులను హరించడం అవుతుందని పార్టీ నేతలు పేర్కొన్నారు. కాగా ఈ బిల్లుపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

**గాంధీ పేరు తొలగించడం అనైతికం: థరూర్ వ్యాఖ్యలు**

కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఈ నిరసనకు మద్దతు తెలిపారు. రాముడి పేరును రాజకీయ ప్రయోజనాల కోసం అపవిత్రం చేయొద్దు అంటూ కేంద్రాన్ని కోరారు. ప్రజల జీవనోపాధి కోసం రూపొందించిన పథకానికి పేరు మార్చడం అనైతికమని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ప్రజల హక్కులను కాపాడే పథకాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించరాదని స్పష్టం చేశారు. ఈ మేరకు పార్లమెంటులో మహాత్మా గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ ర్యాలీ నిర్వహించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పేరును తొలగించి "జిరాంజీ"గా మార్చడాన్ని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు.

## ఆస్ట్రేలియా తరహాలో భారత్‌లోనూ కాల్పులు జరిగే అవకాశం..



ఆస్ట్రేలియాలోని సిడ్నీ బాండీ బీచ్‌లో జరిగిన ఉగ్రదాడి భారత్‌లో కలకలం రేపింది. ఈ దాడి నేపథ్యంలో దేశంలోని నిఘా వర్గాలు అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేశాయి. ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న తరుణంలో ఐసిస్ ప్రేరేపిత ఉగ్రవాదులు పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోవచ్చని హెచ్చరించాయి. ఆస్ట్రేలియాలో హనుక్కా పండగ మొదటి రోజున, 50 ఏళ్ల తండ్రి, 24 ఏళ్ల కొడుకు జరిపిన కాల్పుల్లో 16 మంది ప్రాణాలు కోల్పోయారు. నిందితులు సాజిద్ అక్రమ్, నవీద్ అక్రమ్‌లుగా గుర్తించారు. వీరు ఐసిస్ తీవ్రవాద భావజాలంతో ప్రభావితమయ్యారని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ స్వయంగా ధృవీకరించారు. విచారణలో ఈ తండ్రీకొడుకులు భారత పాస్‌పోర్టులపై ప్రయాణించినట్లు, గత నెల ఫిలిప్పీన్స్‌ను సందర్శించినట్లు తేలడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత నిఘా సంస్థలు (ఐబీ) భద్రతను కట్టుదిట్టం చేయాలని రాష్ట్రాలకు సూచించాయి. సిడ్నీ దాడిని ఒక ఉదాహరణగా చూపి, ఐసిస్ అనుబంధ గ్రూపులు ఆన్‌లైన్‌లో యువతను రెచ్చగొట్టే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో ర్యాడికలైజేషన్ డ్రైవ్‌లు కొనసాగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఇజ్రాయెల్–హమాస్ యుద్ధాన్ని కూడా ఉగ్రవాద సంస్థలు నియామకాలకు ఒక సాధనంగా వాడుకుంటున్నాయి. నూతన సంవత్సర వేడుకలకు భారీగా జనం తరలివచ్చే గోవా వంటి రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిఘా వర్గాలు తెలిపాయి. గతంలో ఫరీదాబాద్ కేంద్రంగా పనిచేసిన జైషే మహ్మద్ ప్రేరేపిత మాడ్యూల్ ఢిల్లీలో దాడికి పాల్పడిన విషయాన్ని అధికారులు గుర్తుచేస్తున్నారు. పోలీసులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఉగ్రవాదులు దాడులకు తెగబడే ప్రమాదం ఉందని, అందుకే అప్రమత్తత అత్యవసరమని ఓ సీనియర్ అధికారి తెలిపారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో బిగ్ రిలీఫ్

**ఢిల్లీ :** నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ రాహుల్ గాంధీలకు ఊరట దక్కింది. నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జ్‌షీట్‌ను ఈడీ అధికారులు దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ కేసును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. నేషనల్ హెరాల్డ్ కేసులో కొత్తగా నమోదైన ఎఫ్ఐఆర్‌తో వచ్చే సమస్యలను పరిగణనలోకి తీసుకోవడానికి ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దర్యాప్తు ఏ ఎఫ్ఐఆర్ ఆధారంగా విచారిస్తున్నారని ప్రశ్నించింది. కేవలం ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. ఈ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర నిందితులు ఈ దశలో ఎఫ్ఐఆర్ కాపీని పొందేందుకు అర్హులు కారని కూడా న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే, ఈ విషయంలో తదుపరి దర్యాప్తు కొనసాగించడానికి ఈడీ అధికారులకు అనుమతి ఇచ్చింది. ఈ కేసు బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి చేసిన ప్రైవేట్ ఫిర్యాదు, మేజిస్ట్రేట్ సమన్ల ఆదేశాలసారంగా పరిగణనలోకి తీసుకున్నట్లు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ప్రస్తావించింది. ఎఫ్ఐఆర్ నుంచి కాదని ఈ క్రమంలో విచారణ చేపట్టలేమని స్పష్టం చేసింది.

## మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) పేరు మార్పుపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి రెండు అంశాలు అసలే గిట్టవని ఆయన అన్నారు. ఒకటి రాహుల్ గాంధీ ఆలోచనలు, రెండోది పేదల హక్కులంటే ఆయనకు ఇష్టం ఉండదని విమర్శించారు. గాంధీజీ గ్రామ స్వరాజ్యం ఆలోచనలకు ప్రతిరూపమే గ్రామీణ ఉపాధి హామీ పథకమని, అలాంటి పేరు మార్పు సముచితం కాదని అభిప్రాయపడ్డారు. ఈ పథకం పేరు మార్పు బిల్లు మహాత్మా గాంధీ ఆలోచనలకు అవమానమని ఆయన అభివర్ణించారు. 2014 నుంచి ఈ పథకాన్ని బలహీనపరిచేందుకు కుట్రలు జరుగుతున్నాయని మోదీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ఈ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు ఏకంగా ఆ పథకాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు.

# తెలంగాణ రైజింగ్ విజన్ ఆచరణ సాధ్యమేనా?

'తెలంగాణ రైజింగ్ - 2047' విజన్ డాక్యుమెంట్ నేల విడిచి సాము చేస్తోందా? లక్ష్యాలు ఘనంగానే పెట్టుకున్నా.. ఆచరణ లో సాధ్యాసాధ్యాలపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పది వ్యూహాలు... మూడు మూల స్థంభాలున్న ఈ విజన్ డాక్యుమెంట్‌లో 13 గేమ్ చేంజర్ ప్రాజెక్టులు కీలకం. భారత్ ఫ్యూచర్ సిటీ ముఖ్యమైంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆ ప్రాజెక్టు కోసం కేసీఆర్ హయాంలో ఫార్మాసిటీ కోసం తీసుకున్న భూములకు అదనంగా మరికొంత చేర్చి సుమారు 30 వేల ఎకరాలు సిద్ధం చేశారు. శ్రీశైలం-నాగార్జున సాగర్ రహదారుల మధ్య ప్రాంతంలోని ఊళ్లలో ఏర్పడుతుంది. ఈ ప్రాజెక్టుకు ప్రధాన్యత ఇవ్వడం కోసం ఫ్యూచర్ సిటీలోనే పెట్టుబడుల సదస్సు కూడా నిర్వహించారు. కొత్తగా వచ్చే పరిశ్రమలు, స్కిల్ యూనివర్శిటీ, ఏఐ యూనివర్శిటీలు ఈ సిటీలో ఏర్పాటు చేయాలని సంకల్పించారు. అయితే బీఆర్ఎస్ మాత్రం సొంత రియల్ఎస్టేట్ ప్రయోజనాల కోసం రేవంత్ బృందం ఫ్యూచర్ సిటీని రంగంలోకి తీసుకు వచ్చిందని ఆరోపిస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం సేకరించినభూములను రైతులకు తిరిగి ఇచ్చేస్తామని ఎన్నికల సమయంలో ప్రచారం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు వాటిని వివిధ పరిశ్రమలకు కేటాయించాలని నిర్ణయించుకుం ది. అయితే ఈ ఒక్క ప్రాజెక్టుతోనే హైదరాబాద్ న్యూయార్క్ లేదా డల్లాస్ వంటి అంతర్జాతీయ నగరాల స్థాయికి చేరుకుంటుందని భ్రమపె ట్టడం అంత మంచిది కాదు. అయితే హైదరాబాద్ పరిసరా ల్లోని మరో 27 మున్సిపాల్టీలను, గ్రామ పంచాయతీలను విలీనం చేయాలని ప్రభుత్వం తలపెట్టిన నేపథ్యంలో ఫ్యూచర్ సిటీకి మరింత ప్రాధాన్యత వచ్చే అవకాశం ఉంటుంది. గేమ్ ఛేంజర్ ప్రాజెక్టులలో మూసీ పునరుద్ధరణ కూడా ఒకటి. గ్లోబల్ సమ్మిట్ ప్రచార ప్రకటనలో ఒక గ్రాఫిక్ చిత్రాన్ని ప్రదర్శించారు.అందులో నగరంలోని వివిధ నిర్మాణాలు అద్భుతంగా కనిపిస్తాయి. మూసీ ప్రాజెక్టు ఊహాచిత్రం కూడా ఉంటుంది. కాని వేల కోట్ల వ్యయం అయ్యే ఈ ప్రాజెక్టుకు కొన్ని అడ్డంకులు ఉన్నాయి. అవన్ని క్లియర్ అయితే పరిశు భ్రమైన వాతావరణం, నది పూర్తిగా క్షాళన జరిగితే హైదరాబాద్ కు నిజంగానే ఒక హారంగా ఇది ఉంటుంది. డ్రై పోర్టు, దాన్నుంచి కృష్ణపట్నం వరకు 12 లైన్ల ఎక్స్‌ప్రెస్ హైవే, బెంగుళూరు, అమరావతి మీదుగా చెన్నైకి హైదరాబాద్ నుంచి బుల్లెట్ ట్రైన్ కారిడార్లు ఏర్పాటు కావాలని ఈ విజన్ డాక్యుమెంట్ లక్షించింది. ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం ఓడరేవు వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే కూడా ఈ ప్రతిపాదనలలో ఉంది. దాదాపు పదేళ్ల క్రితం ముంబై నుంచి అహ్మదాబాద్ కు బుల్లెట్ రైలు నడపడం కోసం ఒక కారిడార్ నిర్మిస్తున్నారు. అది ఇంకా పూర్తి కాలేదు. అయినా దేశవ్యాప్తంగా ఈ బుల్లెట్ రైళ్ల డిమాండ్ ఉంది. కొన్ని రాష్ట్రాలు అయితే వచ్చే రెండు, మూడేళ్లలోనే బుల్లెట్ రైళ్లు వచ్చేస్తాయన్నట్లు ప్రజలను మభ్యపెట్టే యత్నం చేస్తున్నాయి.దేశం అంతటా ఇవి ఏర్పాటు కావాలంటే లక్షల కోట్ల నిధులు అవసరమవుతాయి. వచ్చే దశాబ్దాలలో సాంకేతిక పరిజ్ఞానం ఇంకా బాగా మెరుగైతే, అప్పుడు వేగంగా ఈ బుల్లెట్ రైళ్లు సాకారం అవుతాయేమో తెలియదు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డుకు మధ్య ప్రాంతంలో మాన్యుఫ్యాక్చర్ రంగాన్ని అభివృద్ధి చేయాలని ఈ విజన్ లో తెలిపారు. వీటికి అనుసంధానంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తారు. రీజినల్ రింగ్ రైల్వే, ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్స్, గ్రీన్ ఎనర్జీ హబ్స్ వంటివాటిని కూడా ప్లాన్ చేయవలసి ఉంటుంది. ఇవన్నీ చూస్తే హైదరాబాద్ కేంద్రంగానే ఈ విజన్ డాక్యుమెంట్ అధికంగా ఉన్నట్లు అనిపిస్తుంది. హైదరాబాద్ మరింత విస్తరిస్తే ప్రభుత్వ పాలన ఎంత సమర్థంగా ఉంటుందన్నది అప్పుడే చెప్పలేం. అయితే మూడు జోన్ల రాష్ట్రంగా మార్చాలని యోచిస్తున్నారు.ఈ గేమ్ ఛేంజర్ ప్రాజెక్టులకు ఎంత వ్యయం అవుతుందన్న దానిపై అంచనాలు ఎప్పటికప్పుడు మారిపోతుంటాయి. మరో వైపు 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలన్నది మరో లక్ష్యంగా ఉంది. ప్రస్తుతం డాలర్ విలువ 90 రూపాయలు ఉంది. వచ్చే ఇరవై,పాతికేళ్లలో ఇది ఏ స్థాయికి పెరుగుతుందో ఊహించలేం. ఈ రకంగా చూస్తే ఈ లక్ష్యం సాధన అంత తేలిక కాదు. కాకపోతే రాష్ట్రాలు ప్రచారం కోసం ఈ అంకెలను చెబుతున్నట్లు అనిపిస్తుంది. ప్రభుత్వం సులభతర విధానాలు, డిజిటల్ పాలన, నాలెడ్జ్ హబ్, పెట్టుబడిదారుల ప్రత్యేక నిధి, వాటర్ గ్రిడ్, భూగర్భ డ్రైనేజీ, చెరువుల పునరుద్దరణ, వచ్చే వందేళ్ల వరకు హైదరాబాద్ కు నీటి కరువు లేకుండా చూడడం వంటి వ్యూహాలను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆర్థికాభివృద్ధి, సమ్మిళిత అభివృద్ధి, సుస్థిర అభివీద్ధి అనేవాటిని మూల స్తంభాలుగా చేసుకుని పనిచేస్తామని తెలిపారు.ఇవన్ని చదవడానికి బాగానే ఉండవచ్చు. ఒక ఉదాహరణ చూస్తే ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, పెద్దపల్లి, కొత్తగూడెం లలో కొత్త విమానాశ్రయాలను ప్రతిపాదించారు. ప్రస్తుతం దేశంలో కొత్తగా నిర్మించిన వాటిలో సుమారు నలభై ఎయిర్ పోర్టులకు డిమాండ్ లేదని వార్తలు సూచిస్తున్నాయి. అయినా హైదరాబాద్ చుట్టూరా కొత్తగా ఈ ఎయిర్ పోర్టులు ఎప్పటికి వస్తాయో, అవి ఎంతవరకు బాగా నడుస్తాయో తేలడానికి చాలా సమయం పట్టవచ్చు. ఈ విజన్ డాక్యుమెంట్ లో ప్రస్తుతం రాష్ట్రానికి ఉన్న అప్పు, 2047 నాటికి ఎంత మొత్తం అవుతుంది? లేదా ఎంత రుణం తీర్చగలుగుతారు? ఆర్థిక వనరులు ఎలా మెరుగు అవుతాయి? మొదలైనవాటిపై అంచనాలు వేయకుండా ఎన్ని విజన్ డాక్యుమెంట్లు రాసుకున్నా ప్రజలకు ఒరిగేదేమీ ఉండకపోవచ్చు. గతంలో ఉమ్మడి ఏపీలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు విజన్ 2020 డాక్యుమెంట్ అంటూ భారీ హడావుడి చేశారు. అతిశయోక్తులతో అంకెల గారడి చేశారు.కాని వాటిలో ఒక్క లక్ష్యం అయినా నెరవేరిందని చెప్పలేని పరిస్థితి. ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికలలో ఫలితాలు ఎలా ఉంటాయో ఎవరూ ఊహించలేరు.ప్రస్తుత ప్రభుత్వమే కొనసాగినా, కొత్త ప్రభుత్వం వచ్చినా, ఎప్పటికప్పుడు కొత్త, కొత్త ఆలోచనల మధ్య ఈ విజన్ డాక్యుమెంట్లను ప్రభుత్వాలు పట్టించుకోవడం కూడా పెద్దగా ఉండకపోవచ్చు.ఏది ఏమైనా పాలకులకు ప్రచారానికి, ఆశల పందిరి వేసి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రస్తుతానికి ఈ విజన్ డాక్యుమెంట్లు పనికి రావచ్చేమో!

# అక్కరకు కాని సంక్షేమ పధకాలు



**మెదక్ :** రెండు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను హస్తగతం చేసుకున్నామని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పైకి చెబుతున్నా, అంతర్గతంగా మాత్రం ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ పోరులో బీఆర్ఎస్ గ్రాఫ్ అనూహ్యంగా పెరగడం, రెండు వేలకు పైగా సర్పంచ్ స్థానాలు గెలుచుకోవడంతో కాంగ్రెస్ నాయకుల్లో అంతర్మ థనం మొదలైంది. అనుకున్న లక్ష్యానికి ఎందుకు చేరుకోలేపో యామనే అంశంపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించిందిడీసీసీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, క్షేత్రస్థాయిలోకి వెళ్లి సీరియస్ గా పనిచేయలేదని.. అసంతృప్తులను, అసమ్మతిని బుజ్జగించి దారిలోకి తీసుకురావడంలో డీసీసీ అధ్యక్షులతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ఇన్‌చార్జులు, మండల పార్టీ నాయకులువిఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నా యి. రెబల్స్‌ను బుజ్జగించి.. పోటీ నుంచి తప్పించకుండా వదిలేయడం వల్లే పంచాయతీ పోరులో అనుకున్న లక్ష్యం సాధించలేకపోయామనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ పరిస్థితి వల్లే ఓట్లు బాగా చీలి బీఆర్ఎస్, బీజేపీ లాభపడ్డాయి అని అంటున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించడంలోనూ వెనకబడిపోయినట్లుగా కాంగ్రెస్ నేతలు గుర్తించినట్లుగా గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. అయితే 70 నుంచి 80 శాతం వరకు సర్పంచ్‌లను గెలుచుకుంటామని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి చెబుతున్న విషయం తెలిసిందేకానీ, రెండు విడతల్లో 8,555 గ్రామాల్లో ఎన్నికలు జరుగగా కాంగ్రెస్ పార్టీ 4,579 పంచాయతీల్లో మాత్రమే విజయం సాధించింది. ఇక బీఆర్ఎస్ 2,357, బీజేపీ 457, ఇతరులు 1,162 సర్పంచ్ స్థానాల్లో గెలుపొందారు. రెండు విడతల్లో వచ్చిన ఫలితాలు మూడో విడతలో పునరావృతం కాకుండా జగ్రత్తపడా ల్సిన అవసరం ఉందని, అందుకు ప్రతి నాయకుడు అప్రమత్తంగా ఉండాలని గాంధీభవన్ నుంచి డీసీసీ అధ్యక్షులు, స్థానిక నాయకులకు ఆదేశాలు వెళ్లినట్లుగా తెలిసింది. ఇదే పరిస్థితి కొనసాగితే, త్వరలోనే పార్టీపరంగా జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్, కార్పోరేషన్ల ఎన్నికల్లో నష్టం జరుగుతుందని పార్టీ పెద్దలు హెచ్చరిక కూడా చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ వెయ్యిలోపే సర్పంచ్‌లు గెలుస్తుందని కాంగ్రెస్ నేతలు మొదటి నుం చి భావించారు. కానీ, ఫలితాలు చూస్తే ఆశ్చర్యపడాల్సిన పరిస్థితి వచ్చిందని వారు చెబు తున్నారు. చాలా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గట్టిపోటీ ఇచ్చారని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థుల తరపున మం త్రులు, కొందరు ఎమ్మెల్యేలతో పాటు డీసీసీ నాయకుల్లో కొందరు పనిచేసినా.. మరికొందరు పెద్దగా దృష్టి సారించలేదని, అందుకే సగం స్థానాలకే పరిమితం కావాల్సి వచ్చిందని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ లాంటి సంక్షేమ పథకాలు అందజేస్తున్నా ఫలితాలు ఆశించిన మేర ఫలితాలు రాలేదనే చర్చ జరు గుతోంది. మరోవైపు బీఆర్ఎస్ స్థానిక క్యాడ ర్ పంచాయతీ ఎన్నికలను సవాల్‌గా తీసుకుని.. కాంగ్రెస్‌కు ధీటుగా పనిచేసి 2 వేలకు పైగా సర్పంచ్‌లను గెలిపించుకున్నారని చర్చ జరుగుతోందిబీజేపీ కూడా ఊహించని విధంగా ఫలితాలను సాధించుకుంది. రెండు విడతలు కలిపి 457 పంచాయతీలు గెలవడంపై ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వమే ఆశ్చర్యం వ్యక్తం చేస్తోంది. ఇక స్వతంత్రులు కూడా 1,162 గెలవడం అధికార పార్టీని మరింత ఆందోళనకు గురిచేస్తున్నది.

# రైస్ మిల్లులపై కొరవడిన నిఘా

**నిజామాబాద్ :** కామారెడ్డి జిల్లా బీర్కూర్ నసుల్లాబాద్ మండలంలోని రైస్ మిల్లులపై సంబంధిత అధికారుల నిఘా కరువైంది. ఏకంగా బయట నుంచి ఆటోలో బియ్యం, నూకలు రావడం పట్ల తర్వాత చర్చనీ అంశంగా మారింది. కాగా మధ్యాహ్నం వేళలో ఈ ఆటో రైస్ మిల్ లోకి రాగా అధికారులకు సమాచారం ఇచ్చిన అధికారులు రైస్ మిల్లర్లకు వత్తాసు పలికి కాలయాపన చేసి రాత్రి వరకు ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం రైస్ మిల్లు సీజ్ చేయకపోవడం బట్టి చూస్తే అధికారులు రైస్ మిల్లర్లకు ఏ మేరకు వత్తాసు పలుకుతున్నారు ఇట్టే అర్థమవుతుంది రైస్ మిల్లర్లకు పరోక్షంగా వత్తాసు పలుకుతున్నారని అక్రమ దందా చేయడానికి చర్చించుకుంటున్నారు.ఏదైనా సంఘటన జరిగితే వెంటనే స్పందించే అధికారులు అక్కడున్నక్కడున్నాం ఎలక్షన్ డ్యూటీలో ఉన్నామంటూ కాలయాపన చేసి రైస్ మిల్లర్లకు పరోక్షంగా వత్తాసు పలికి ఈ సంఘటన నీరుగారిచేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఏదైనా రైస్ మిల్లులో బయటనుంచి ఒక్క ఎత్తు వచ్చిన దానిని వెంటనే సీజ్ చేయాల్సిన సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో కాలయాపన చేసి రేపు మాకు అంటూ ఏదో వచ్చాం వెళ్ళాం అనే చందంగా మార్చారని సమాచారం. నసురుల్లాబాద్, బీర్కూరు రైస్ మిల్లులపై అనేక కథనాలు వచ్చిన అధికారులు



నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని, దీంతో రైస్ మిల్లల్లో అక్రమాలు అనేకంగా చోటు చేసుకుంటున్నాయి. అక్రమ దందా దర్జాగా కొనసాగుతున్న సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికా రులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక అసలు మతల అర్థమవుతుందని ఆయా మండలాల వాసులు చర్చించుకుంటున్నారు బయటనుంచి వచ్చిన ఆటోలో సుమారు పాతికకు పైగా సంచుల్లో బియ్యం నూకలు ఉండగా అధికారులు బయటకు వెళ్లి సాయంత్రం వచ్చేలోపు సంచులు తారుమారు కావడంతో పాటు మొత్తం నూకలు ఉన్నట్లు రైస్ మిల్లులో తారుమారు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ముందుగా రెవెన్యూ అధికారులు సీజ్ చేస్తామని చెప్పి కామారెడ్డి నుంచి ఉన్నతాధికారులు వస్తున్నారని కాలయాపన చేయడం వెనుక అసలు మతల ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.దీనిని బట్టి చూస్తే రైస్ మిల్లులో అక్రమాలు ఏ మేరకు జరుగుతున్నాయో అధికారులు ఎలాంటి నిఘా వేశారో ఇట్టే అర్థమవుతుందని తెలుస్తోంది. ఇప్పటికైనా నసురుల్లాబాద్ బీర్కూరు రైస్ మిల్లులపై ప్రత్యేక టీం ద్వారా ఏర్పాటు చేస్తే అసలు వాస్తవాలు బహిర్గతం అవుతాయని అక్రమాలు జరిగిన రైస్ మిల్లులను సీజ్ చేయడం కేసులు నమోదు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని కంచే చేను మేసిన చందంగా సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.బయటనుంచి ఆటోలో ఒక్క గింజ కూడా వస్తే రైస్ మ్మి చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు అని సంఘటన జరిగి ఒకరోజు గడిచిన కాలయాపన చేశారని తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ఈ సంఘటనపై చర్యలు తీసుకుంటారా చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఆయా మండలాల్లో రైస్ మిల్లులలో అక్రమాలు జరిగేలా వత్తాసు పలుకుతారా వేచి చూడాలని ఆయా మండలాల వాసులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రధాని మోదీతో భేటీ విషయాలను లీక్ చేసిందెవరు

-మొదటిపేజీ తరువాయి

ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారని ఫైర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి. కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు.

**రాహుల్‌గాంధీపై కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్..**

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ స్థాయిని తగ్గించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విపక్ష నేతగా ఉండటం దురదృష్టకరమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## మా ఆదివాసీ దేవుళ్ల జోలికొస్తే ఊరుకునేది లేదు

-మొదటిపేజీ తరువాయి

తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఇలాంటి వాటిని తాము సహించేది లేదని స్పష్టం చేశారు. ఇళ్ల విషయంలో బీఆర్ఎస్ నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో రెండు విడతల్లో ఇప్పటి వరకు 8,566 పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిందని ఆమె అన్నారు. గ్రామాలకు పూర్తిస్థాయి నిధులు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వంపై పోరాటం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పది ఇళ్లయినా ఇవ్వలేదని బీఆర్ఎస్ పార్టీని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నర కాలంలో కొన్ని వేల ఇళ్లను ఇచ్చిందని అన్నారు. మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పేద పిల్లలకు గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలు వస్తే కొందరికి కళ్లమంటగా మారిందని విమర్శించారు. కొంతమంది నీచమైన రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పంచాయతీ పోరులో కోవర్టుల గుబులు

-మొదటిపేజీ తరువాయి

చెందుతున్నారు. ఈ ప్రాంతాల్లో ఇదీ పరిస్థితి : ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో గడిచిన రెండు దశల్లో పలు పంచాయతీల్లో జరిగిన తీరును గమనిస్తే కోవర్టుల ప్రభావం స్పష్టమవుతోంది. చందుర్తి గ్రామ పంచాయతీకి రెండో విడతలో ఎన్నికలు జరిగాయి. సర్పంచి పదవికి ఇద్దరు బీజేపీ మద్దతుదారులు పోటీపడ్డారు. పార్టీ ఒక్కరికే మద్దతు ప్రకటించడంతో రెండో వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ బలపర్చింది. చివరికి ఇద్దరిలో కాంగ్రెస్ మద్దతుదారుడే విజయం పొందారు. రుద్రంగిలో ప్రస్తుత పంచాయతీ పోరులో బీఆర్?ఎస్ మద్దతున్న ఇద్దరు మాజీ ఎంపీటీసీలు సర్పంచి పదవి కోసం బరిలో నిలిచారు. మాజీ ఎంపీపీ అభ్యర్థికి పార్టీ మద్దతు తెలపడంతో, ప్రత్యర్థిని కాంగ్రెస్ బలపర్చింది. ఫలితాల్లో బీఆర్?ఎస్ మద్దతుదారు ఓటమి చెందారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మూడో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడ ఏకంగా పదిమంది పోటీలో పాల్గొంటున్నారు. అందులో కాంగ్రెస్? నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ మరో ఇద్దరు రెబల్స్ బరిలో నిలిచారు. మరి ఇక్కడి ఫలితాలు ఎలా ఉంటాయోనన్న ఆసక్తి రేపుతోంది. ఫిరాయింపులు జరిగిన చోటే : సమాచారాన్ని చేరవేసే కోవర్టులు ఎవరని తెలయనప్పటికీ కొందరిపై అనుమానించాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్?లో పంచాయతీలో రిజర్వేషన్? ప్రకటించిన తర్వాత, కొన్ని ప్రాంతాల్లో ఎన్నికల ఉత్తర్వులు వెల్లువడిన తర్వాత రెండు ప్రధాన పార్టీలైన బీఆర్?ఎస్, కాంగ్రెస్?లోనే పార్టీ ఫిరాయింపులు అధికంగా సాగాయి. ముఖ్యంగా మండల కేంద్రాలు, మేజర్? గ్రామపంచాయతీల్లో ఎక్కువగా జరిగాయి. ఇలాంటి చోట్ల ఆయా పార్టీల నుంచి సర్పంచి అభ్యర్థులుగా ఒకరికి మించి ఎక్కువమంది నామినేషన్లు దాఖలు చేశారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల రెబల్స్ మధ్య గట్టిపోటీ ఉన్న పంచాయతీల్లో, అక్కడ పోటీ చేస్తున్న ఇతర అభ్యర్థులు ఎవరు ఎవరికి మద్దతు తెలుపుతున్నారో అర్థంకాక గందరగోళానికి గురవుతున్నారు. ప్రత్యర్థులకు ఒక పార్టీ నుంచి మరో పార్టీ గూటికి చేరిన వారు సమాచారమిస్తున్నారా? తమ వర్గంలో ఉన్నవారే ఇస్తున్నారా? అనుకుంటూ అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

మరోవైపు మూడో విడత పంచాయతీ పోరుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బంది ఆయా కేంద్రాల నుంచి పోలింగ్ సామాగ్రితో ఓటింగ్ జరిగే గ్రామాలకు బయలుదేరారు. రేపు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుంది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఒంటిగంట వరకు లైన్?లో ఉన్న వారికి కూడా ఓటు వేసే అవకాశం కల్పిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభిస్తారు. అన్ని వార్డుల ఫలితాలు, సర్పంచ్ ఫలితాలను కౌంటింగ్ పూర్తి కాగానే ప్రకటిస్తారు. వీలైతే ఉప సర్పంచ్ ఎన్నిక కూడా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

## 9 కేంద్రీయ, 16 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి

-మొదటిపేజీ తరువాయి



రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ఈ స్కూల్స్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 లక్షల మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని నిర్మలా సీతారామన్‌కు రేవంత్ తెలిపారు. ఈ స్కూల్స్ నిర్మాణం, ఇతర విద్యా సంస్థల ఏర్పాటుకు 30 వేల కోట్ల రూపాయల వ్యయమవుతుందని వివరించారు. ఈ స్కూల్స్ కోసం తీసుకునే రుణాలను ఎస్ఆర్బీఎం నుంచి మినహాయించాలని కేంద్ర ఆర్థికమంత్రిని కోరారు.

**సానకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రదాన్**

తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసిన రేవంత్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. హైదరాబాద్‌కు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మంజూరు చేయాలని కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని ఇప్పటికే గుర్తించినట్లు కేంద్ర మంత్రికి తెలిపారు. వెంటనే తరగతులు ప్రారంభించడానికి ట్రాన్సిట్ క్యాంపస్ కూడా సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి కేంద్రమంత్రికి వివరించారు. ఐఐఎం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని తెలిపారు.

తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆయా కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నట్టు వివరించారు. సానకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రదాన్ యంగ్ ఇండియా స్కూల్స్ ప్రాజెక్టు డీపీఆర్ పంపాలని రేవంత్‌కు చెప్పారు. డీపీఆర్?ను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని ప్రదాన్ చెప్పినట్టు ఆయనతో భేటీ తర్వాత ముఖ్యమంత్రి వివరించారు.

**సీఎం దూరదృష్టిని అభినందిచిన సోనియా గాంధీ**

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని రేవంత్ రెడ్డి కలిశారు. పార్లమెంటుకు వచ్చే ముందు సోనియాతో భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సోనియాకు అందించిన సీఎం రెండేళ్లుగా అమలవుతున్న పథకాలు, పనులను వివరించారు. సీఎం దూరదృష్టిని సోనియా అభినందించారని సీఎంవో తెలిపింది.


## సంపాదకీయం

# ఇండిగో అలసత్వం ప్రభుత్వం మౌనం

ఇటీవల భారతదేశ ప్రధాన రవాణా వ్యవస్థని ఒక్కసారిగా మోకాళ్లపై కూర్చోబెట్టింది ఇండిగో విమానయాన యాజమాన్యం. వందలకొద్ది విమానాలను రద్దు చేస్తున్నామనే ఇండిగో తీసుకున్న నిర్ణయంపై ప్రభుత్వానికి ముందస్తు సమాచారం ఉందో లేదో ఇప్పటికీ స్పష్టం చేయలేదు. ప్రభుత్వం కూడా దాదాపు ప్రయాణికుల మాదిరిగానే అంతా స్తంభించిపోయిన తర్వాత తెలుసుకొన్నట్టుగానే విధితమవుతోంది. అత్యంత ప్రాధాన్యత కలిగిన వాయు రవాణాకి ఇంతటి అనిశ్చితి ఉండగలదా? ఉండే అవకాశం ఉందని ప్రభుత్వానికి తెలీదా? మరి ఇలాంటి పరిస్థితి ఏర్పడితే ఎంత త్వరితగతిన చర్యలు చేపట్టాలో ప్రభుత్వం దగ్గర విధివిధానాలు లేవా? చేజారిపోయిన పరిస్థితి చూస్తే వాళ్లకి కూడా పరిష్కార మార్గాలకు సంబంధించిన సూచనప్రాయ అధికారాలు కూడా లేవనిపిస్తోంది. ఇండిగో ప్రకటించిన ఈ నిర్ణయం వల్ల సూర్యగ్రహణంలా ఒక్కసారిగా చీకటి కమ్ముకుంది. ఇదేనా వికసిత్ భారత్ అంటే? ప్రభుత్వ రంగంలో అయితే ఇలా జరిగేదా? ఒక్కసారిగా ముందస్తు సమాచారం లేకుండా రవాణా వ్యవస్థ మొత్తం స్తంభించి పోయే అవకాశం ఉండేదా? ఏ రంగమైనా పర్యవసానాలు ఆలోచించకుండా కొత్త నిబంధనలను అకస్మాత్తుగా ప్రభుత్వ రంగంలోని అధికారులు అమలు పరచడానికి అవకాశం ఉందా? ప్రతి రంగమూ, ప్రతి అంశము ప్రభుత్వ రంగంలో కొనసాగించడం అసాధ్యమే. దేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థ విధానాన్ని పాటిస్తున్నది. ప్రయివేటు ప్రభుత్వ రంగాల సమ్మిళిత కొనసాగింపు మంచిదే. కానీ ప్రధాన రంగాలైన రవాణా, ఆర్థిక, కమ్యూనికేషన్, ఇంధన వంటి రంగాలు పూర్తిగా ప్రభుత్వ కనుసన్నల్లో జరగకపోతే ఆపత్కాల పరిస్థితుల్లో పరిస్థితులు ప్రజా సంక్షేమం కోసం అందుబాటులో ఉంటాయా? ప్రభుత్వ రంగం అంటేనే ఒక బూచిలాగా ప్రచారం చేసి, ప్రయివేటు రంగానికి వత్తాసు పాడి, పోటీతత్వంలోనే ప్రోగ్రెస్ ఉందని నమ్మబలికి, ప్రయివేటు ఆధిపత్యాన్ని పెంచి పోషిస్తే ఇలాంటి ఫలితాలు వస్తాయని, ఎప్పుడూ ప్రజాపక్షం వహించే వామపక్షాలు ఊరికనే చెబుతున్నాయా! ఒక్కసారిగా విమాన ప్రయాణం రంగం స్తంభించడంతో మళ్లీ ప్రభుత్వ రంగాల ప్రాధాన్యతను కొందరు రాజకీయ నాయకులు కూడా ప్రస్తుతిస్తుండడం వారి అవకాశవాద ప్రస్తావన తప్ప ప్రభుత్వ రంగాల ప్రాధాన్యతపై వారికున్న చిత్తశుద్ధి ఏమీ కాదు! కేంద్ర ప్రభుత్వం తాము విధించిన విధి విధానాలలో వెనక్కి తగ్గి పూర్వ పరిస్థితులు నెలకొనే విధంగా చర్యలు చేపట్టాలని ఇండిగో యాజమాన్యాన్ని ఆదేశించింది. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతాయి. సాధారణ పరిస్థితులు కొంత ఆలస్యంగానైనా నెలకొనవచ్చు. కానీ స్తంభించిన ఈ కాలంలో జరిగిన వేల కోట్ల రూపాయల నష్టానికి, విలువైన ప్రాణనష్టానికి, ఇతరత్రా పడిపోయిన లావాదేవీలకు బాధ్యులు ఎవరు? కనీసం పోటీతత్వం ఉన్నప్పటికీ ఎయిర్ ఇండియా ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని గగ్గోలు పెడితే దానిని టాటా గ్రూప్‌కు అప్పగించడమే ఎయిర్ ఇండియాకు స్వాతంత్రం వచ్చినంత గొప్పగా చెప్పుకొని ఈ ఇండిగో వ్యవహారంలో బయటపడిన మరో అంశం. పైలెట్లను పరిమితికి మించి వినియోగించడం. ఇది వ్యక్తిగత దోపిడీయే కాకుండా ప్రమాదాలకు పునాది పడే అంశం. అంతర్జాతీయ సంస్థలతో పోలిస్తే భారత దేశంలో పైలెట్లకు పనిభారం ఎక్కువట. దాన్ని నియంత్రించడానికే నియమ నిబంధనలు రూపొందించారు. కానీ అమలుపరిచేటప్పుడు చాలినంత కొత్త పైలెట్లను నియమించుకుని ఉంటే బాగుండేది. అలా చేయకపోవడం వల్లనే ఈ నష్టం జరిగింది. ఈ సందర్భంగా ఇతర ఏయే రంగాల్లో అలాంటి మితిమీరిన వినియోగం జరుగుతుందో తప్పకుండా దృష్టి పెట్టాల్సిందే. దేశంలో అలా జరిగే ప్రధాన రంగం సాఫ్ట్‌వేర్‌రంగం. పరిమితికి మించి శ్రమదోపిడీ జరుగుతున్నది. బయటపడని లైంగికదాడులు ,అఘాయిత్యాలు, అమానుష ఎత్తులు ఎన్నో ఉన్నవి. విమాన ప్రయాణికులు కోట్ల రూపాయలకు పడగలెత్తినవారు కాబట్టి వారి శ్రేయస్సు కోసం ప్రభుత్వ పెద్దలు మేల్కొని ఉంటారు. కానీ సాఫ్ట్‌వేర్ రంగం, రోడ్డు రవాణా రంగాలు, అసంఘటిత రంగాలలో అలాంటి దోపిడీలు లెక్కకు మించి జరుగుతున్నాయి. ప్రయివేటు వాహనాలన్నీ సింగల్ డ్రైవర్‌తో 24 నడుస్తుంటాయి. వీటన్నిటిని కూడా నియంత్రించడానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయకుండా నూతనంగా అమల్లోకి తెచ్చిన లేబర్ కోడ్‌లలో యాజమాన్యానికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. శ్రామికులు కూడా "ఇష్టమైతేనే పోవచ్చు" అనే నిబంధన పెట్టి, దానినే రక్షణ కవచంగా భావించాలని సూచిస్తున్నారు. పైలట్ల విషయంలో పనిగంటల గురించిన ఖచ్చితత్వాన్ని మిగతా చోట్ల ఎందుకు పాటించడం లేదు? ఈ వివక్షలో ఎంతమంది మానప్రాణాలను కోల్పోతున్నారో ఊహించడం కష్టమేమీ కాదు. అందుచేత ఈ సందర్భంగా పని గంటలు, పని పరిస్థితులు, పనిచేసే వేళలు, పనికి తగిన ప్రతిఫలాలు, వాటిని పర్యవేక్షించే యంత్రాంగం పరిరక్షించడానికి శ్రామికులకు పటిష్టమైన సంఘాలు ఉండేలా చట్టాలను రూపొందించడం వంటివన్నీ కూడా ప్రధాన చర్చలో భాగం కావాలి. అలాంటి ప్రయత్నాలే "సబ్‌కాసాత్ సబ్‌కావికాస్" అనే నినాదానికి నిజమైన అర్థాన్నిస్తాయి.

# అసమాన సేవాతత్పరుడు జనరల్ తిమ్మప్ప

జనరల్ కోదండర సుబ్బయ్య తిమ్మయ్య భారత సైన్యంలో ఒక విశిష్ట సైనికుడు. అయన 1957 నుండి 1961 వరకు భారత చైనా దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సమయంలో భారత సైన్యంలో ఛీఫ్ ఇన్ ఆర్మీ స్టాఫ్‌గా కీలకమైన సేవలను అందించారు. రెండవ ప్రపంచ యుద్ధం పదాతి దళానికి నాయకత్వం వహించిన ఏకైక భారతీయుడు. ఆయన భారత సైన్యం అందించిన విశిష్ట అధికారిగా గుర్తింపు పొందారు. కొరియా యుద్ధం తరువాత, యుద్ధ ఖైదీలను వారి వారి దేశాలకు తిరిగి పంపే పనిలో ఐక్యరాజ్య సమితి విభాగానికి నాయకత్వం వహిం చారు. ఆర్మీ నుండి పదవీ విరమణ చేసిన తరువాత 1964 జూలై నుండి డిసెంబరు 1965 వరకు సైప్రస్ దేశంలో ఐక్యరాజ్య సమితి శాంతి సంరక్షక దళానికి కమాండ ర్‌గా నియమించబడ్డారు. సైప్రస్ లో 17 డిసెంబరు 1965లో మరణించారు. ఆయన కర్ణాటక రాష్ట్రం కొడగు జిల్లా (పూర్వపు పేరు కూర్గ్) మద్దికెరి గ్రామంలో 1906, మార్చి 30వ తేదీన తిమ్మయ్య సీతమ్మ దంపతులకు జన్మించారు. తల్లి సీతమ్మ విద్యావంతురాలు, సంఘ సేవకురాలు. ఆమెకు బ్రిటిష్ ప్రభు త్వం కైసర్ - ఎ- హింద్ బిరుదును ప్రదానం చేసింది. ఆయ న అన్న పొన్నప్ప, తాను, తమ తమ్ముడు సోమయ్య ముగ్గురూ భారత సైన్యం లో అధికారులుగా పనిచేశారు. మెరుగైన విద్య అభ్యసించాలనే ఉద్దేశంతో తన 8వ యేటనే తమిళ నాడు రాష్ట్రం కూనూరులోని సెయింట్ జోసెఫ్ కాలేజీలో చేరారు. ఆ తర్వాత బెంగళూరు లోని బిషప్ కాటన్ బాయ్స్ స్కూలులో చదివారు. ప్రాథమిక విద్య ముగిసి న తరువాత డెహ్రాడూన్ లోని ప్రిన్స్ ఆఫ్ వేల్స్ రాయల్ ఇండియన్ మిలటరీ కాలేజీలో చేరారు. అక్కడి నుండి పట్టా పొందిన తరువాత ఆయన ఇంగ్లాండు లోని రాయల్ మిలటరీ కాలేజీకి తర్వాత శిక్షణ కోసం ఎంపిక చేయ బడ్డారు. మిలటరీ శిక్షణ తరువాత 1926 ఫిబ్రవరి 4న అయనను బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో సెకండ్ లెఫ్టినెంట్‌గా నియమించారు. ఆ బ్యాచ్‌లో నియమింప బడిన వారిలో ఆయన తరువాత ఛీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా పనిచేసిన ప్రాణ్ నాథ్ థాపర్ ఉన్నారు. తిమ్మయ్య 19వ హైదరాబాద్ రెజిమెంట్‌కు చెందిన 4వ బెటాలియన్‌లో 1927 మే 28 న నియమించ బడ్డారు. 1928 మే 4 న ఇతడు లెఫ్టినెంట్‌గా పదోన్నతి పొందారు. 1930లో రెజిమెంటల్ సహాయాధికారిగా నియమించిన తరువాత తన నైపుణ్యంతో నార్త్ వెస్ట్ ఫ్రంటియర్ (నేటి పాకిస్తాన్) లోని పఠాన్ ఆదివాసీ తిరుగుబాటు దారులను అణచగలిగారు. 1935 ఫిబ్రవరి 4న ఇతడు కెప్టెన్‌గా పదోన్నతి పొందారు. 1936 ఏప్రిల్‌లో ఇతడు మద్రాసులోని యూనివర్సిటీ ట్రైనింగ్ కార్ప్స్‌కు సహాయాధికారిగా బదిలీ కాబడ్డారు.




తరువాత ఆయనను సింగపూర్ బెటాలియన్‌కు బదిలీ చేశారు. 1941లో ఆయనను ఆగ్రాలోని హైదరాబాద్ రెజిమెంటల్ సెంటర్‌లో సెకండ్ - ఇన్ - కామాండ్‌గా నియమించారు. తరువాత ఇతనిని క్వెట్టాలోని స్టాఫ్ కాలేజీలో శిక్షణ కోసం పంపారు. అక్కడ అయన, అయన భార్య 1935 క్వెట్టా భూకంప బాధితులకు ఎనలేని సేవలను అందించారు. 1943లో ఆయనను మేజర్ పదవి లభించింది. ఇతడు 25వ పదాతి దళానికి గ్రేడ్2 స్టాఫ్ ఆఫీసర్‌గా నియమితుడైనారు. సైన్యంలో ఆ పదవిని వరించిన తొలి భారతీ యుడు తిమ్మయ్య. పదాతి దళం అడవులలో యుద్ధ శిక్షణను పొంది రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ సేనలను బర్మాలో ఎదుర్కొంది. 1944లో అయన లెఫ్టినెంట్ కల్నల్‌గా పదోన్నతి పొంది బర్మాలో 8వ, 19వ హైదరాబాద్ రెజిమెంట్ లకు కమాండింగ్ ఆఫీసర్‌గా పనిచేశారు. 1945లో ఇతడు బ్రిగేడియర్ ర్యాంకుకు ఎదిగారు. యుద్ధంలో అయన సేవలకు గుర్తింపుగా డిస్టింగ్విష్డ్ సర్వీస్ ఆర్డర్(%ఐ.ా.ా%)ను ప్రకటించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆయనను స్వదేశానికి వెనుకకు రప్పించారు. 1947లో భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత పాకిస్తాన్ విభజన సందర్భంగా భారత్ పాకిస్తాన్‌ల మధ్య ఆయుధాలు, పనిముట్లు, సైన్యం పంపకాల కమిటీలో ఆయనను సభ్యుడిగా నియమించారు. దాని తరువాత సెప్టెంబర్ 1947లో మేజర్ జనరల్‌గా పదోన్నతి కల్పించి 4వ పదాతి దళానికి కమాండ్‌గా నియమించారు. 1948లో కాశ్మీర్‌లో జరిగిన భారత్-పాక్ యుద్ధంలో ఇతడు క్రియాశీలక పాత్రను నిర్వహించారు. 19వ పదాతి దళానికి కమాండర్‌గా వ్యవహరిస్తూ కాశ్మీర్ లోయ నుండి పాకిస్తాన్ సేనను తరిమికొట్టారు. షేక్ అబ్దుల్లా, బక్షి గులాం మొహ మ్మద్, జవహర్‌లాల్ నెహ్రూలతో సత్సంబంధాలను ఏర్పరచుకున్నారు. డెహ్రాడూన్ లోని ప్రతిష్టాత్మక ఇండియన్ మిలటరీ అకాడమీకి కమాండెంట్‌గా వ్యవహరించారు. ఆయనకు గల అపార అనుభ వాన్ని పరిగణనలో తీసుకుని ఐకరాజ్య సమితి... తటస్థ దేశాల రిపాట్రియేషన్ కమీషన్‌కు ముఖ్యునిగా నియమించి కొరియాకు పంపింది. ఇది చాలా సున్నితమైన, అసాధారణమైన పని కావడంతో చాకచక్యంతో నెరవేర్చ గలిగారు. ఆయన స్వదేశానికి తిరిగి వచ్చి లెఫ్టినెంట్ జనరల్ హోదాలో జనరల్ ఆఫీసర్ కమాండింగ్, సదరన్ కమాండ్‌గా 1953లో నియమితుడైనారు. 1954లో ఇతనికి భారత ప్రభుత్వం పద్మ భూషణ్ అవార్డును ఇచ్చి సత్కరించింది. ఆయన 1957, మే 7న 6వ ఛీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా బాధ్యతలను చేపట్టారు. 1959లో అప్పటి కేంద్ర రక్షణ మంత్రి వి. కె. కృష్ణ మేనన్ తో ఏర్పడిన విభేదాల కారణంగా పదవికి రాజీనామా చేశారు. కానీ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ అయన రాజీనామాను తిరస్కరించడంతో పదవిలో కొనసాగారు. 35 ఏళ్ల మిలటరీ సర్వీసు పూర్తి చేసుకుని 1961 మే 7న పదవీ విరమణ చేశారు. భారత సైన్యం నుండి పదవీ విరమణ తరువాత ఐక్యరాజ్య సమితి ఆయన సేవలను మరోసారి ఉపయోగించ తలపెట్టి, సైప్రస్‌లో ఐక్యరాజ్య సమితి సేనలకు కమాండర్‌గా జూలై 1964లో నియమించింది. ఆ పదవిలో ఉన్న సమయం లోనే 1965, డిసెంబరు 17న మరణించారు. ఆయన పార్థివ దేహాన్ని అంత్యక్రియల కోసం బెంగళూరుకు తరలించారు. అయన స్మృత్యర్థం బెంగళూరు, పూనే, సైప్రస్‌లోని లార్నకా నగరాలలో కొన్ని వీధులకు జనరల్ తిమ్మయ్య రోడ్ అని నామకరణం చేశారు. 1966లో రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ ఇతని స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసి గౌరవించింది.

# నిస్వార్థ ప్రజాసేవకుడు పట్టాభి

రాష్ట్ర మంత్రి వర్గంలో అవకాశం తలుపుతట్టినా, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి పదవి గుమ్మం వరకు వచ్చినా సున్నితంగా తిరస్కరించి ప్రజాసేవలో, రాజకీయాల్లో మునిగిపోయిన మహనీయుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్య. అంతే కాదు, నిరంతర ప్రజా క్షేమం గురించి ఆలోచించే పట్టాభి, ప్రత్యేక తెలుగు రాష్ట్ర ఉద్యమానికి చేసిన కృషి మరిచిపోలేనిది. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీకి సన్నిహితునిగా పట్టాభి సీతారామయ్య నిర్వహించిన పాత్ర మరవ లేనిది. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి సుభాష్ చంద్రబోస్‌కు వ్యతిరేకంగా, మహాత్మా గాంధీ అభిమతానికి దగ్గరైన వాడిగా, పట్టాభి పోటీలో పాల్గొని ఓటమి పాలైన సందర్భంగా పట్టాభి ఓటమి తన ఓటమిగా గాంధీజీ భావించి బాధపడ్డారంటే వారికున్న సాన్నిహిత్యం స్పష్టం అవుతున్నది. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్వాతంత్ర్య సమరయోధునిగా, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా, ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాపకునిగా, తెలుగు భాషాభిమానిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకునిగా, ఖద్దరు దారిగా, స్వాతంత్ర్య సమరశీలిగా, మహాత్మా గాంధీకి ఆప్తునిగా, రాజకీయ చతురునిగా, గవర్నర్ గా, నిరంతర ప్రజా సేవకునిగా, ముక్కుసూటి మనిషిగా ఆయన బహుముఖ శక్తిగా, వ్యక్తిగా సుపరిచితులు. పశ్చిమ గోదావరి జిల్లా గుండుకొలను గ్రామంలో 1880, నవంబర్ 24 న ఆరువేల నియోగి బ్రాహ్మణుల ఇంటిలో పట్టాభి జన్మించారు. ప్రాథమిక విద్య స్థానికంగా బందరులోనే చదివి ఉన్నత విద్యకై మద్రాసు (నేటి చెన్నై) వెళ్ళి మద్రాసు క్రైస్తవ కళాశాల నుండి బి.ఏ. డిగ్రీ పొందిన పట్టాభి ఎం.బి.సి.ఎం. డిగ్రీ సాధించి డాక్టరు కావాలనే తన ఆశయాన్ని నెరవేర్చు కున్నారు. 1906లో మచిలీపట్నంలో వైద్యవృత్తిని చేపట్టారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, కాంగ్రెస్ నాయకుడిగా ఉంటూనే చదువు పూర్తి చేసిన తర్వాత మచిలీపట్నంలో డాక్టరుగా ప్రాక్టీసు పెట్టారు, కాని తన వృత్తి, ప్రవృత్తి అది కాదని ఎంచి, లాభదాయకమైన సంపాదనను వదులుకొని గాంధీజీచే ప్రభావితులై, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమములో పాల్గొన్నారు. అయితే గాంధీజీ పిలుపు మేరకు 1916 లో ఆ వృత్తిని వదిలి పెట్టడమే కాకుండా, భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించే వరకు ఎటువంటి వృత్తిని చేపట్ట కూడదనే ధ్యేయంతో ముందుకు సాగారు. సామాన్య ప్రజలకు బ్యాంకులు అందుబాటులో లేని రోజుల్లో, అప్పులకోసం అన్నదాతలు ఎదురు తెన్నులు చూస్తున్న రోజుల్లో వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం నేడు దేశంలో ప్రముఖ బ్యాంకుగా చలామణి అవుతున్న ఆంధ్రాబ్యాంక్‌ను 1923లో స్థాపించారు. అంతేకాకుండా ఆయన స్థాపించిన ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెని (1925), హిందుస్తాన్ ఐడియల్ ఇన్సూరెన్స్ కంపెని (1935) లు తరువాతి కాలంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లో విలీనమయ్యాయి. కాంగ్రెస్ పార్టీలో పట్టాభీ గాంధీజీకి అతి సన్నిహితంగా ఉండేవారు. 1939లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి అతివాద కాంగ్రెస్ అభ్యర్థి అయిన సుభాష్ చంద్రబోస్ కు వ్యతిరేకంగా, మహాత్మా గాంధీ అభిమతానికి దగ్గరైన వాడిగా, పట్టాభి పోటీలో పాల్గొని ఓటమి పాలైనారు. అయితే తమిళ ఆధిపత్యమున్న కొన్ని జిల్లాలను భావి తెలుగు రాష్ట్రములో కలపటానికి మద్దతు నిస్తున్నాడన్న భావన ఆయన ఓటమికి ప్రధాన కారణమయ్యింది. పట్టాభి ఓటమి తన ఓటమిగా గాంధీజీ భావించి బాధపడ్డారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమ ప్రారంభము లో కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ వర్గంలో పనిచేస్తూ ఉండగా మొత్తం కార్యాచరణ వర్గ సహితంగా పట్టాభిని అరెస్టు చేసి జైలు పాలు చేయగా, మూడేళ్లపాటు పట్టాభి తన దినచర్యను విస్తారమైన డైరీలో రాసుకున్నారు. దీనిని తదనంతరం ఫెదర్స్ అండ్ స్టోన్స్ (ఈకలు మరియు రాళ్ళు)గా ప్రచురించారు. 1948లో జైపూర్ కాంగ్రెస్ సమావేశం నాటికి కాంగ్రెస్ అధ్యక్షుని స్థాయికి ఎదిగారు. 1948లో జరిగిన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలలో పురుషోత్తమ్‌దాస్ టాండన్ పై గెలిచి స్వతంత్ర భారత తొలి కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. 1952-57 మధ్యకాలంలో మధ్యప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌గా వ్యవరించారు. రాష్ట్రం బయట పనిచేసిననూ తెలుగు భాషపై మమకారం కోల్పోలేదు. తను స్థాపించిన ఆర్థిక సంస్థలలో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలని సూచించారు. తెలుగు భాషకు, తెలుగు జాతికి ఎన్నో చిరస్మరణీయ సేవలను ఆయన చిత్తశుద్ధితో అందించారు. తెలుగు ప్రజలకు ఒక ప్రత్యేక రాష్ట్రం ఉండాలని దాని కొరకు పట్టాభి ఎంతగానో కృషి చేశారు. పట్టాభి చొరవతోనే ఆంధ్ర రాష్ట్రోద్యమానికి అంకురార్పణ 1908లో బందరులో జరిగింది. బందరు సమావేశంలో తెలుగు జిల్లాల ప్రముఖులందరూ సమావేశమై ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం గురించి చర్చించారు. ఆ తరువాతనే 1913లో బాపట్లలో తొలి ఆంధ్ర మహాసభ జరిగింది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఆవశ్యకత గురించి పట్టాభి ఆంగ్లంలో ఒక గ్రంథమే రచించారు. పట్టాభి కృషి వల్లనే 1920లో కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు సూచన ప్రాయంగా ఆమోదించింది. పట్టాభి సీతారామయ్య ఎన్నో ఆర్థిక సంస్థలను స్థాపించారు. ఆంధ్రా బ్యాంకు (1923లో స్థాపన), ఆంధ్రా ఇన్స్యూరెన్స్ కంపెనీ, భారత లక్ష్మీ బ్యాంకు, కృష్ణా కో-ఆపరేటివ్ బ్యాంకు మొదలగు వాటి స్థాపనలో విశేష కృషి సల్పారు. ఆంధ్రాబ్యాంకు ద్వారా వ్యవసాయ దారులకు రుణాలిచ్చి వ్యవసాయాభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. చిన్న మొత్తంలో డిపాజిట్లు సేకరించి పొదుపును అధికంగా ప్రోత్సహించారు. ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసమే కాకుండా తెలుగు జిల్లాలలో తెలుగు వాడకాన్ని పట్టాభి ఎంతగానో ప్రోత్సహించారు. తాను స్థాపించిన సంస్థలన్నింటి లోనూ తప్పనిసరిగా ఉత్తర ప్రత్యుత్తరాలు, లావాదేవీలు తెలుగులోనే జరగాలని నియమ నిబంధనలు పెట్టి ఆచరింప చేశారు. ఆయన వేష, భాషల్లో ఎప్పుడూ తెలుగుతనం ఉట్టిపడుతూ ఉండేది. అఖిల భారత కాంగ్రెస్ అయిననూ, గవర్నర్‌గా మధ్య ప్రదేశ్ వెళ్ళిననూ వేష, భాషల్లో మార్పు రాలేదు. పట్టాభి రచించిన గ్రంథాలలో కాంగ్రెస్ చరిత్ర అన్నింటికంటే ప్రధానమైనది. సుమారు 1600 పుటల కాంగ్రెస్ చరిత్రను కేవలం 2 మాసాలలో పూర్తిచేశారు. స్వాతంత్ర్యం తరువాత 1948లో తొలి జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపట్టి, తరువాత 1952లో రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై పార్లమెంటులో ప్రవేశించారు. 1952 నుండి 1957 వరకు మధ్య ప్రదేశ్ గవర్నరుగా పని చేశారు. తెలుగు ప్రజలకు ఎంతగానో తోడ్పాటు అందించిన పట్టాభి 1957, డిసెంబర్ 17న మరణించారు.

## పెన్షనర్ల మేధో నైపుణ్యం వృథా కారాదు

పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు అందించే నెలసరి పెన్షన్ ప్రభుత్వాల భిక్ష, దయ, బహుమానం లేదా ఎక్స్-గ్రేషియా కాదని నాటి సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి వై. వి. చంద్రచూడ్ 17 డిసెంబర్ 1982 రోజున తీర్పు ఇవ్వడం పెన్షనర్లకా వరంగా, వారి గౌరవానికి నిదర్శనంగా నిలవడం జరిగింది. డి. ఎస్. నకారా కేసు విచారణ సందర్భంగా ఈ ప్రతిష్టాత్మక తీర్పును ఇవ్వడంతో ప్రతి ఏట 17 డిసెంబర్ రోజు భారత దేశవ్యాప్తంగా "పెన్షనర్ల దినోత్సవం" పాటించుట ఆనవాయితీగా మారింది. పెన్షన్లకు మైలురాయిగా నిలిచిన ఈ తీర్పులో పెన్షన్ అనేది గౌరవప్రద ఆర్థిక వెసులుబాటు మాత్రమే అని స్పష్టం చేయడం ముదావహం. పెన్షన్ సంస్కరణలను ఒక మలుపు తిప్పని ఈ సంచలన తీర్పు న్యాయమైన, సమ్మిళిత పెన్షన్ వ్యవస్థకు పునాది వేసినట్లా భావించాలి. పెన్షనర్ల గౌరవం, ఆర్థిక భద్రతలను నిసబెట్టిన ఈ సంచలన తీర్పును "పెన్షనర్ల మాగ్నా కార్టా" అని పిలుస్తున్నాం. పెన్షనర్ల హక్కులు, గౌరవం కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిన మార్గదర్శకుడు రక్షణ శాఖ నుంచి పదవి విరమణ పొందిన డి ఎస్ నకారాకు నివాళులను అర్పించడం మన కనీస బాధ్యత. 2025 పెన్షనర్ల దినోత్సవంలో భాగంగా "డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0" వంటి కార్యక్రమాలను నిర్వహించబడుతున్నాయి. జీవితంలో అతి ముఖ్యమైన ఉత్పాదకత చేయదగిన వయస్సును ప్రభుత్వ ప్రగతి కోసం వినియోగించే ఉద్యోగుల నిస్వార్థ సేవలకు ప్రతిగా విరమణ అనంతరం జీవిత చరమాంకంలో వారి కుటుంబ సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక స్థిరత్వం కలిగించడానికి ఈ గౌరవ వేతనం లేదా పెన్షన్ ఉపయోగపడుతున్నదని తెలుసుకోవాలి. పెన్షనర్లు ప్రభుత్వాలకు లేదా ప్రభుత్వ సంస్థలకు భారం అనిభావించడం మంచిది కాదని తెలుసుకోవాలి. పెన్షనర్ల అపార అనుభవం, నైపుణ్యాలు, కార్యదక్షత లాంటివి దేశాభివృద్ధికి సముచితంగా వినియోగించబడాలి. పెన్షనర్లు స్వచ్ఛంద కార్యకర్తలుగా అమూల్య సేవలను ఉచితంగా అందించడానికి సుముఖంగా ఉండడం హర్షదాయకం. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ ఫలాలు, ఉద్యోగుల విధులను నిబద్ధతతో నిర్వహించడం, ప్రాజెక్టులు అమలు కావడం లాంటి సేవలకు తమ జీవితాలను అంకితం చేసి సరైన లబ్దిదారులకు అందించిన ఉద్యోగులు నేటి తరం ఉద్యోగులకు మార్గదర్శనం చేయాలి. భారతదేశవ్యాప్తంగా దాదాపు 6.9 - 7.0 మిలియన్ల కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లను పొందుతున్నారు. భారతంలో మూడు రకాల పెన్షన్లు అమలు అవుతున్నాయి. ఉద్యోగులు పదవి విరమణ తర్వాత పొందే సాధారణ పెన్షన్, "ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆధారిత పెన్షన్", సంఘటిత రంగంలో "నేషనల్ సోసియల్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్" ఆధారిత పెన్షన్ విధానాలు అమలు అవుతున్నాయి. ఉద్యోగి 33 ఏండ్ల సర్వీసు తర్వాత పదవి విరమణ చేస్తే వారి గత 36 నెలల సగటు జీతంలో 50 శాతం పెన్షన్ పొందేందుకు అర్హులు అవుతారు.

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్త్

**శాంతియుత, స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం**

**రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ**



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్లో సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల మండలాల్లో మూడవ విడత ఎన్నికలు జరగనున్నాయి. ఈ నాలుగు మండలాల్లో మొత్తం 91 గ్రామ పంచాయతీలు, 852 పోలింగ్ కేంద్రాలు, 121 పోలింగ్ లొకేషన్లు ఉన్నాయి.అలాగే మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాల్లో 102 గ్రామ పంచాయతీలు, 868 పోలింగ్ కేంద్రాలు, 128 పోలింగ్ లొకేషన్లు ఉన్నాయి. మొత్తం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1720 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందులో 1167 సాధారణ పోలింగ్ కేంద్రాలు, 563 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు.

**భద్రతకు భారీగా బలగాలు**

మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో డీసీపీలు-02, ఏసీపీ లు 07, సీఐలు-32,ఎస్ఐలు-97, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు 270, కానిస్టేబుళ్లు520, హోం గార్డులు240, ఆర్మడ్ సిబ్బంది190, క్యూఆర్టీ టీమ్స్ 54,రూట్ మొబైల్ పార్టీలు-57, ఇతర సిబ్బంది సుమారు 200 మంది,మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్ తోపాటు భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ వెల్లడించారు.సున్నితమైన, అత్యంత సున్నితమైన (క్రిటికల్) పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక బలగాలతో పాటు స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఓటింగ్, కౌంటింగ్ సమయంలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, బెదిరింపులు, గొడవలు, అక్రమ మద్యం, డబ్బు పంపిణీ వంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ విజ్ఞప్తి చేశారు.

# బొగ్గు బ్లాకులు సింగరేణికే దక్కాలి

**సింగరేణి పరిరక్షణ కమిటీ ఏర్పాటు**

**ఐక్య ఉద్యమాలతోనే సంస్థకు రక్షణ**

**ఏఐటీయూసీ అధ్యక్షులు సీతారామయ్య**



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** రాష్ట్రంలోని బొగ్గు బ్లాక్ లు సింగరేణికే దక్కాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య స్పష్టం చేశారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మణుగూరు,పీకే ఓ సి టు బ్లాక్ ఎక్స్టెన్షన్ కోసం కేంద్ర ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించిందని ఇందుకోసం అదాని వంటి 7గురు బడా పారిశ్రామిక వేత్తలు పోటీ పడుతున్నారని తెలిపారు.ప్రైవేటు వ్యక్తుల నుంచి వచ్చే పోటీ వల్ల బొగ్గు బ్లాక్ లు సింగరేణికి వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గు బ్లాక్ ద్వారానే సింగరేణికి మనుగడ ఉంటుందని సింగరేణి కాపాడుకునేందుకు కార్మిక సంఘాలతో పాటు సంస్థ అధికారులు,ప్రజా ప్రతినిధులు ఐక్య పోరాటాలు చేస్తేనే సింగరేణి కాపాడుకోవచ్చునన్నారు. సింగరేణి కాపాడుకునేందుకు సింగరేణి పరిరక్షణను కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు సీతారామయ్య వెల్లడించారు. అన్ని కార్మిక సంఘాలు ప్రజాప్రతినిధులను కలుపుకొని ఐక్య ఉద్యమాలు చేపడతామని తేల్చి చెప్పారు. ప్రభుత్వం టెండర్లలో పాల్గొనాలని చెబుతున్నప్పటికీ జన్కో ద్వారా టెండర్ వేయించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ఇది దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. టెండర్లు ఎవరికి దక్కిన సింగరేణిలో అడుగుపెట్టనీయమని సీతారామయ్య హెచ్చరించారు.గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా డిఎంఎఫ్టి సిఎస్ఆర్ నిధులను పక్కదోవ పట్టిస్తుందని,క్రీడలకు కూడా సింగరేణి నిధులను వినియోగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లయ్య,గౌతమ్ గోవర్ధన్ పాల్గొన్నారు.

## పెంచికల్ పేట్ లో కోతి దాడి... తీవ్రంగా గాయపడిన మహిళ..!



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన పల్లె లక్ష్మి అనే మహిళ కోతి దాడిలో తీవ్రంగా గాయపడింది. ఆ మహిళను కమాన్ పూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకరాగా ప్రథమ చికిత్స అనంతరం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించినట్లు సమాచారం. ఇప్పటికే పెంచికల్ పేట్ గ్రామంలో సుమారు 50 మంది వరకు కోతుల దాడిలో గాయపడినట్లు తెలిసింది. కోతుల బెడదా తీవ్రంగా ఉందని.. కోతుల బారినుండి తమను రక్షించే విధంగా చర్యలు చేపట్టాలను ప్రజలు కోరుతున్నారు.

# ఆర్జీవన్ లో సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పర్యటన



**అగ్ని ధార న్యూస్,(రామగుండం):** నూతనంగా బాధ్యతలు చేపట్టిన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.బాలరాజు ఆర్జీవన్ లో పర్యటించారు.తొలిసారిగా వచ్చిన ఆయనకు మంగళవారం ఆర్జీవన్ జిఎం కార్యాలయంలో సీఎం లలిత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జియం శాలువా కప్పి మొక్కను అందచేసి స్వాగతం పలికారు.అనంతరం ఎస్ అండ్ పిసి కార్యాలయం లో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడ్డి,సెక్యూరిటి సిబ్బంది బొకే అందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.బాలరాజు భద్రతా సిబ్బంది పనితీరు,విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు,సౌకర్యాలు తదితర అంశాల పై అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆర్జీవన్ ఓ సిపి5 చెక్ పోస్టును తనిఖీ చేశారు.అక్కడ కోల్ ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించిన లారీలను చెక్ అవుట్ ఎలా చేయాలి ఏరియా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కు వివరించారు.అక్కడినుండి సెంట్రల్ స్క్రాప్ యాడ్ తనిఖీ చేశారు.చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మాట్లాడుతూ సంస్థ భద్రతా వ్యవస్థలో సెక్యూరిటీ గార్డుల పాత్ర అత్యంత కీలకమని విధి నిర్వహణలో క్రమశిక్షణ అప్రమత్తత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.భద్రతా ప్రమాణాలను కఠినంగా పాటిస్తూ సంస్థ ఆస్తులు,సిబ్బంది రక్షణే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని తెలిపారు.సిబ్బంది సంక్షేమానికి యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ టు జియం చంద్ర శేఖర్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంతరావు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి,జూనియర్ ఇన్స్పెక్టర్స్ చంద శ్రీనివాస్,మహమ్మద్ అక్బర్ అలీ పాల్గొన్నారు.

# రమేష్ గౌడ్ ని సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలోని అజిలాపూర్ గ్రామ నూతన సర్పంచ్ గా బీఆర్ఎస్ పార్టీ తరుపున బలపరిచిన సర్పంచ్ రమేష్ గౌడ్ విజయం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా అభినందించి సన్మానించిన రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ఈ కార్యక్రమంలో తలకొండ పల్లి మండల మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా సర్పంచ్



**అగ్నిధారన్యూస్ "( సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా వట్టుపల్లి మండలం మేడికుంద గ్రామం నాలచెరు చంద్రకళ గతంలో సర్పంచ్ గా పోటీ చేసి ఓటమి చెందారు. అయినా ప్రజలకు ఇంకా దగ్గరై ఉత్సాహంతో పనిచేస్తూ , మరొక సారి స్థానిక ఎన్నికల్లో పోటీ చేశారు. ప్రజలు గ్రామాన్ని పరిపాలించే అవకాశం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేశానన్నారు. ప్రజలు నన్ను ఆశీర్వదించి 400 ల భారీ మెజారిటి ఇచ్చి గెలిపించినారు, వారి ఆశలను వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధే ధ్యేయంగా. మురికి కాలువల నిర్మాణం సి. సి రోడ్ల నిర్మాణం ఇందిరమ్మ ఇళ్ళు ప్రాధాన్యత నల్లాలకు మరమ్మతులు విద్యుత్ స్థంబాలు విద్యకు ప్రత్యేక శ్రద్ధ మినీ లైబ్రరీ ఏర్పాటు అదనపు బోర్లు వేయించడం వార్డ్ సభ్యులు, ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని ఆచరణలో చేసి చూపెట్టగలనని తెలిపారు.

## గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కలిసి పని చేయాలి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** మొదటి, రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి నిత్యం కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి తాను ఎల్లవేళలా సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సవాయిగూడెం, మెంటేపల్లి, కాశీనగర్, చిమనగుంటపల్లి, తూర్పు తాండ, పెద్దతాండడి, నాచహళ్లి, దత్తాయపల్లి పెద్దగూడెం తండా, పామిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను ఆయన శాలువాలతో సత్కరించి అభినందించారు.అలాగే వెంకటాపురం, గౌరీదేవిపల్లి, కిష్టగిరి, అప్పయిపల్లి గ్రామాల్లో గెలుపొందిన వార్డు సభ్యులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను మర్యాద పూర్వకంగా కలిసిన గుజ్జుల మహేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాదులోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఎనుముల కృష్ణారెడ్డి,జగదీశ్వర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ , రేవంత్ రెడ్డి మిత్ర మండలి అధ్యక్షుడు అసిఫ్ అలీ, ఈ కార్యక్రమంలో ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్రాజు రెడ్డి, మాజీ సర్పంచ్ బండి రఘుపతి,మల్లేష్ గౌడ్, తిరుపతి, ముదిరాజ్,నరేష్ పాల్గొన్నారు.

## సూర్యప్రకాష్ రావుని సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామ నూతన సర్పంచ్ గా బీ ఆర్ఎస్ పార్టీ తరుపున బలపరిచిన సర్పంచ్ అయినేని లక్ష్మమ్మ విజయం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్మిక సంఘం నాయకుడు సూర్యప్రకాష్ రావుని అభినందించి సన్మానించిన రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో పర్యటించిన రామగుండం ఎమ్మెల్యే



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మంగళవారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు.గోదావరి వద్ద సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజల విశ్వాసాలకు, సంప్రదాయాలకు అనుగుణంగా నాణ్యమైన నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు.అనంతరం గోదావరి వద్ద వాటికనుస్మశాన వాటికను సందర్శించారు. అక్కడి సౌకర్యాలు, నిర్వహణ అంశాలను పరిశీలించి అవసరమైన అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. అంతకు ముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం కేటాయించిన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం

**స్వేచ్ఛాయితంగా ఓటింగ్ లో పాల్గొనండి**
**మూడో విడతకు కలెక్టర్ ఆదర్శ సురభి పిలుపు**



**అగ్ని ధారా న్యూస్ వనపర్తి జిల్లా:** ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం .. ప్రజలు నిర్భయంగా తమకు నచ్చిన అభ్యర్థికి ఓట్లు వేసుకోవచ్చులి మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ బాక్సులతో తరలి వెళ్లిన పోలింగ్ సిబ్బంది – డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభివనపర్తి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడవ విడత ఎన్నికలు నిర్వహించనున్న 5 మండలాల్లో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణములో సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రజలు తమ అమూల్యమైన ఓటును తమకు నచ్చిన అభ్యర్థికి వేసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం పెబ్బేరు, చిన్నంబావి, వీపనగండ్ల, పానగల్ మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను పరిశీలించారు. మూడవ విడతలో పెబ్బేరు మండలంలో 17 సర్పంచి, 141 వార్డు మెంబర్లు, చిన్నంబావి మండలంలో 16 సర్పంచి, 139 వార్డు మెంబర్లు, వీపనగండ్ల మండలంలో 14 సర్పంచి. 124 వార్డు మెంబర్లు, శ్రీరంగాపూర్ మండలంలో 8 సర్పంచి, 77 వార్డు మెంబర్లు , పానగల్ మండలంలో 26 సర్పంచి, 221 వార్డు మెంబర్లు వెరసి 81 గ్రామ సర్పంచి, 702 వార్డు మెంబర్లకు బుధవారం పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగే పోలింగ్ లో ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవాలని సూచించారు.ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి పోలీస్ భద్రత కల్పించడం జరిగిందని, ఫ్లయింగ్ స్క్వాడ్ నిరంతర నిఘా పెడుతూ ఎక్కడైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా లేదా ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన లేదా భయభ్రాంతులకు గురి చేసిన వెంటనే కఠినమైన చర్యలు తీసుకునే విధంగా ఎన్నికల అథారిటీ పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. తుది విడత పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు 968 ప్రిసైడింగ్ అధికారులు, 1271 ఒ .పి.ఓ లు వెరసి 2239 మంది పోలింగ్ సిబ్బంది మంగళవారం మెటీరియల్ తీసుకొని ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్ళారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు పెబ్బేర్ మండలంలో, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్ వీపనగండ్ల మండలంలో, ఆర్డీఓ సుబ్రమణ్యం చిన్నంబావి మండలంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పర్యవేక్షించారు. తహసీల్దార్లు, ఎంపీఓలు తదితరులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# గ్రామంలో చేసిన సేవ సర్పంచ్ గా విజయం

**గ్రామానికి ఎక్కువ మొత్తంలో నిధుల కేటాయించి సహకరిస్తా.**

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి.**







**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి హైదరాబాద్ లోనీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి దంపతుల తో పాటు వార్డు సభ్యులను సన్మానించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి పడకల్ గ్రామంలో ఎలాంటి హోదా లేకున్నా గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. దేవాలయాల పునర్నిర్మాణానికి తోడ్పాటు మరియు ప్రజలకు త్రాగు నీరు , అండర్ డ్రైనేజ్ , బీటీ రోడ్డు , విద్యాసంస్థలలో కావలసిన సౌకర్యాలను కల్పించడం జరిగిందని వాటితో పాటు యువతకు ఉపాధి అవకాశాలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని వీటి ద్వారా గ్రామ ప్రజలు సర్పంచ్ గా ఆశీర్వదించడం జరిగింది అని ఆయన అన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో, కసిరెడ్డి వెంకట్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి, జగ్గారెడ్డి, మాజి ఎంపీటీసీ సిల్వేరి నర్సమ్మ, వార్డు సభ్యులు శివగల రమేష్, బర్ల మల్లేష్, తూల పద్మ లట్టుపల్లి వసంత, అబ్దుల్ వాజిద్, బుడిగళ్ళ రాధిక ,బుడిగళ్ల నరసింహ శివ, గళ్ళ మారియ, జనీగేలా నరసింహ, గ్రామ నాయకులు మురళి యాదయ్య, జాంగిర్ బషీర్, గౌస్, రాములు, రామస్వామి, నరసింహ, లక్ష్మీనారాయణ రాములు తదితరులు పాల్గొన్నారు

# కృష్ణానగర్ వాసుల హృదయ స్పందన

**: శ్రీనివాస్ చారి కుటుంబానికి ఆర్థిక సహాయం**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** నిజమైన మహానుభావులు ఎప్పుడు ఏదో వేరేలా కనిపించరు. కానీ నేడు మన కృష్ణానగర్ వాసులు హృదయాన్నే చూపించారు. శ్రీనివాస్ చారి కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరు, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహాయం అందించిన మానవతావాదులు ఒక్కసారిగా ముందుకు వచ్చి 1,25,116/– ఆర్థిక సాయం అందించారు. ఈ కృషి ఒకే సంఖ్యలో కాదు, కానీ ఇష్టపూర్వకంగా, మానవతా ప్రేమతో చేసినవి. “మానవ సేవే మాధవ సేవ” అని నమ్మి, సమస్యలో ఉన్న కుటుంబానికి అండగా నిలబడిన కృషి, కేవలం ఆర్థిక సహాయం కాకుండా, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచింది.ఈ సందర్భంగా తెలిపినట్లు, కృష్ణానగర్ వాసుల గొప్ప మనసు, సమాజం పట్ల బాధ్యత, సహకారం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి కలిగించేలా ఉంది. ఇలాంటి సంఘటనలు మేమందరం మనసులో ఉంచుకోవలసిన స్ఫూర్తి: కష్టంలో ఉన్నవారిని దూరంగా చూడకూడదని, వారి బాధను ఒకటి భాగం చేసుకోవాలని నేర్పే గొప్ప పాఠం.సాయం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ సహకారం శ్రీనివాస్ చారి కుటుంబానికి భరోసా, మన సమాజానికి గర్వాన్ని ఇచ్చిందని ప్రత్యేకంగా గుర్తు చేశారు. నిజంగా, మన కృష్ణానగర్ వాసులు నేడు “హృదయ మహారాజులు” అని నిరూపించారు.

# పీకేఓసీ డిప్‌సైడ్ విస్తరణ బ్లాక్ సింగరేణికే ఇవ్వాలి

**ఐ ఎన్ టి యు సి డిమాండ్**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** పీకేఓసీ డిప్‌సైడ్ విస్తరణ బొగ్గు బ్లాక్‌ను తప్పనిసరిగా సింగరేణి బొగ్గు గనుల సంస్థే పొందాలని ఐ ఎన్ టి యు సి డిమాండ్ చేసింది. మంగళవారం ఆర్జీ 1 ఏరియాలోని గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఐ ఎన్ టి యు సి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి ఈ డిమాండ్‌ను స్పష్టం చేశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహించనున్న బొగ్గు బ్లాక్‌ల వేలంలో సుమారు 607 హెక్టార్ల విస్తీర్ణం, 60 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్న పీకేఓసీ డిప్‌సైడ్ విస్తరణ బ్లాక్‌ను సింగరేణి తప్పనిసరిగా దక్కించుకోవాలని ఆయన కోరారు. ఈ బ్లాక్‌ను పొందితే పీకేఓసీ గని జీవిత కాలం మరో 20 సంవత్సరాలు పెరిగి, కార్మికుల ఉద్యోగ భద్రతతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ఈ బ్లాక్‌ను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే సుమారు సగం బొగ్గు నిల్వలు వృథా అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సింగరేణి సంస్థే నడిపితే ఇప్పటికే ఉన్న మౌలిక వసతులు ఉపయోగపడి ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు. కార్మికుల భవిష్యత్, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఈ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ, ప్రైవేటీకరణ ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇంటక్ నాయకులు ఆరెపల్లి శ్రీనివాస్, గడ్డం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచిని సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని హర్యా నాయాక్ తండా గ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో భాగంగా బీ ఆర్ఎస్ పార్టీ తరుపున బలపరిచిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులు గెలుపొందడం జరిగింది ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ని అభినందించి సన్మానించిన రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్,

## క్రిస్టమస్ సందర్భంగా.. విద్యుత్ కాంతులతో ముస్తాబైన చర్చిలు

**క్రీస్తు జననం గురించి డాన్స్ స్కిట్.. ప్రాక్టీస్ చేస్తున్న చిన్నారులు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలో గల ఎంబి చర్చ్ క్రిస్మస్ సందర్భంగా విద్యుత్ లైటింగ్ తో అలంకరించబడ్డాయి. ఒకవైపు నక్షత్రం. మరోవైపు విద్యుత్ దీపాలతో ముస్తాబైన కల్వకుర్తి ఎంబి చర్చ్. క్రిస్మస్ సందర్భంగా చిన్నారులు చక్కటి సంస్కృతిక కార్యక్రమాలకు ప్రాక్టీస్ చేస్తున్నారు. వీటితోపాటు క్రీస్తు జననం గురించి డ్రామా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ కార్యక్రమం సెమీ క్రిస్మస్ రోజు ఉంటుందని. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున కల్వకుర్తి పట్టణంలోని సహోదరి సహోదరులు రాగలరని. కల్వకుర్తి ఎం.బి చర్చ్ సంఘ సభ్యులు తెలిపారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా ( టి యు ఎఫ్ ఐ డి సి ) నిధులు 70 లక్షల రూపాయలతో శుభాష్ నగర్ లో శ్రీనిక హాస్పిటల్ నుండి శుభాష్ విగ్రహం వరకు బిటీ రోడ్డు పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పరిశీలించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయరమణరావు ఆదేశాల మేరకు శుభాష్ నగర్ లో బిటీ రోడ్డు పనులు చేపట్టడం జరిగింది అన్నారు. ఇప్పటికే మురికికాలువలు( డ్రైనేజ్ ) నిర్మించడం నూతన విద్యుత్ స్థంభలు ఏర్పాటు చెయ్యడం జరిగింది అని ఈ రోడ్డు పూర్తి అయినట్లయితే జెండా చౌరస్త వరకు బైపాస్ రోడ్డుగా ప్రజలకు అందుబాటులో వస్తుంది అని తెలిపారు. రోడ్డు విస్తరణ పనులను మున్సిపల్ చేపట్టే అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ప్రజలకు వ్యాపారస్థులకు మున్సిపల్ పక్షాన ఎమ్మెల్యే తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే ఇంక మిగిలి ఉన్న పనులు మా దృష్టికి తీసుకవస్తే వెంటనే పూర్తి చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్ మున్సిపల్ సిబ్బంది, నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గెలుపు ఓటములు సహజం



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** గెలుపు ఓటములు ప్రజాస్వామ్యంలో సహజమని, ఎన్నికల్లో పాల్గొన్న గెలిచిన వారికి, ఓడిన వారికి తెలంగాణ ప్రజల తరఫున శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు.ఎన్నికలు ముగిశాయని, ఇకపై వ్యక్తిగత రాజకీయాలకు కాకుండా ప్రజల సమస్యల పరిష్కారం, ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలు బలపడేలా గెలిచిన వారు బాధ్యతాయుతంగా, ఓడిన వారు ధైర్యంగా ప్రజాసేవలో కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.

# రోడ్డు ప్రమాదం ఓ కుటుంబ భవితవ్యాన్ని కుదిపేసింది

**దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్న వారి కుటుంబం**



**అగ్ని ధార న్యూస్, (మంగపేట):** పార్టీ కోసం, ప్రజల కోసం తిరిగిన ఒక కార్యకర్త ఇప్పుడు ఆసుపత్రి మంచానికి పరిమితమయ్యాడు. మంగపేట మండలం దోమెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చప్పిడి వెంకటేశ్వర్లు జీవితాన్ని ఒక్క రోడ్డు ప్రమాదం తలకిందులు చేసింది. డిసెంబర్ 9న మంత్రి సీతక్క ఏటూరునాగారం నియోజకవర్గంలో జరిగిన స్థానిక ఎన్నికల ప్రచారంలో పాల్గొని, పార్టీ బాధ్యతలను పూర్తి చేసిన అనంతరం ఇంటికి తిరుగు ప్రయాణంలో ఉండగా ఓడగూడెం టర్నింగ్ వద్ద ఈ విషాదకర ఘటన చోటుచేసు కుంది ఎదురుగా వేగంగా దూసుకొచ్చిన ఇసుక లారీని తప్పించబోయే క్రమంలో వెంకటేశ్వర్లు తీవ్ర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదంలో ఆయనకు తీవ్రమైన గాయాలు కాగా, ముఖ్యంగా నరాల వ్యవస్థకు సంబంధించిన గాయాలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం హనుమకొండలోని ఆసుపత్రిలో ఆయన జీవనమరణ పోరాటం చేస్తున్నారు. వెంకటేశ్వర్లుకు ఇద్దరు చిన్న కుమార్తెలు, ఒక దివ్యాంగ కుమారుడు ఉన్నారు. తండ్రి మంచానికి పరిమితమవ్వడంతో ఆ పిల్లల కళ్లలో భవిష్యత్తుపై భయం కనిపిస్తోంది. కుటుంబానికి ఆయనే ఏకైక ఆధారం. రోజురోజుకు పెరుగుతున్న వైద్య ఖర్చులు ఆ కుటుంబాన్ని పూర్తిగా కుంగదీస్తున్నాయి.ఎన్నో ఏళ్లుగా పార్టీకి అంకితభావంతో సేవ చేసిన వెంకటేశ్వర్లు, నేడు తన జీవితానికి పోరాడుతున్న సమయంలో, ఆయన కుటుంబం సమాజం వైపు ఆశగా చూస్తోంది. ఈ విషయం గౌరవ మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి, కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని పార్టీ శ్రేణులు కోరుతున్నాయి. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ, మంచి మనసు కలిగిన దాతలు ముందుకు వచ్చి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఒక్క చేయూత ఓ కుటుంబానికి కొత్త జీవితం ఇవ్వగలదు.ఈ కష్టకాలంలో చప్పిడి వెంకటేశ్వర్ల కుటుంబానికి అండగా నిలవాలని హృదయపూర్వకంగా కోరుతున్నారు.

# 3వ దశ ఎన్నికలకు సర్వం సిద్ధం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
- జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య.
- 85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణ.
- ఎన్నికల విధులను కట్టుదిట్టంగా ఏర్పాట్లు.





**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, డిసెంబర్-16:-** పెద్దపల్లి జిల్లాలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వ ఏర్పాట్లు సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మూడవ విడత పంచాయతీ ఎన్నికలు జరిగే పెద్దపల్లి, సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఓదెల మోడల్ స్కూల్, ఎలిగేడు మండలంలోని ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. పెద్దపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్ ఓదెల మండలాల లోని 91 గ్రామ పంచాయతీలు, 852 వార్డులలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేశామని, 6 గ్రామ పంచాయతీలు, 215 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, ప్రస్తుతం 85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు పోలింగ్ బృందాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి సంబంధిత సామాగ్రి సరి చూసుకొని బయలు దేరాలని, గ్రామాలలో ఉదయం 7 గంటలకు సకాలంలో పోలింగ్ ప్రారంభించాలని, ప్రతి 2 గంటలకు రిపోర్ట్ పంపాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత లంచ్ త్వరగా పూర్తి చేసుకుని, మధ్యాహ్నం రెండు గంటల వరకు కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉప సర్పంచ్ ఎన్నికలు సైతం అదే రోజు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. 67 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు తమ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య జడ్పీ సీఈఓ నరేందర్,లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సీఎండీగా డి.కృష్ణ భాస్కర్ బాధ్యతల స్వీకరణ

**సింగరేణి భవన్‌లో అధికారికంగా బాధ్యతల అప్పగింత**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) సీఎండీగా (ఎఫ్ఏసీ) డి.కృష్ణ భాస్కర్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఏడు సంవత్సరాల డిప్యూటేషన్ అనంతరం ప్రస్తుత సీఎండీ ఎన్.బలరామ్ మాతృ విభాగానికి తిరిగి వెళ్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆయన సింగరేణి సీఎండీగా నియమితులయ్యారు.సింగరేణి భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్.బలరామ్ నుంచి డి.కృష్ణ భాస్కర్ అధికారికంగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు ఆయనకు ఘన స్వాగతం పలికారు.డి.కృష్ణ భాస్కర్ 2012 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం తెలంగాణ ట్రాన్స్‌కో సీఎండీగా బాధ్యతలు నిర్వహిస్తూ, అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల స్పెషల్ సెక్రటరీగా కూడా సేవలందిస్తున్నారు. పరిపాలనా రంగంలో విశాల అనుభవం కలిగిన అధికారి కావడంతో సింగరేణి సంస్థ అభివృద్ధికి ఆయన నాయకత్వం కీలకంగా మారనుందని అధికారులు అభిప్రాయపడ్డారు.గతంలో ఆయన రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట జిల్లాల కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. అలాగే తెలంగాణ ఇండస్ట్రీస్ శాఖ డైరెక్టర్‌గా, రాష్ట్ర ఆర్థిక,ప్రణాళిక శాఖ స్పెషల్ సెక్రటరీగా కూడా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.సింగరేణి సంస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, కార్మిక సంక్షేమం, ఉత్పత్తి పెంపు, ఆధునికీకరణ దిశగా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా డి.కృష్ణ భాస్కర్ పేర్కొన్నట్లు సమాచారం. సింగరేణి



భవిష్యత్ ప్రగతికి ఈ నియామకం కొత్త ఊపునిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# కడ్తాల్ లో పడి పూజతో పరవశించిన భక్తులు

**దీపాల మధ్య వెలిగిన అయ్యప్ప స్వామి**

**మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** అయ్యప్ప స్వామి భక్తులతో పరివేష్టితమైన పడిపూజ మరియు ఇరుముడి కార్యక్రమం కొంద్రు గాని బొడు తండా సర్పంచ్ శారదాబిక్కు నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో స్వాములు, భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఉదయం ప్రత్యేక అభిషేకాలు, ఆరాధనల అనంతరం అయ్యప్ప స్వామికి పడిపూజ నిర్వహించారు. అనంతరం ఇరుముడి కట్టే కార్యక్రమం భక్తిపూర్వకంగా కొనసాగిందని లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి తెలిపారు. గురుస్వాముల మార్గదర్శకత్వంలో స్వాములు శరణుఘోషలు చేస్తూ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించినట్లు తెలిపారు. గురుస్వామి బిక్కు నాయక్ ఏర్పాటు చేసిన అన్నదాన



కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు గోపి నాయక్,మాజీ సర్పంచులు శారదాబిచ్య నాయక్,లాయక్ అలీ,మూడ అశోక్,కొట్యా నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో వాయు కాలుష్యానికి నిరసనగా ఎంపీ వంశీకృష్ణ వినూత్న ప్రయత్నం

**స్వయంగా తయారు చేసిన ఎలక్ట్రిక్ బైక్‌పై పార్లమెంట్‌కు హాజరు**



**అగ్ని ధార న్యూస్,(రామగుండం):** దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకూ పెరుగుతున్న వాయు కాలుష్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి లోక్‌సభ సభ్యులు గడ్డం వంశీకృష్ణ వినూత్న నిరసన చేపట్టారు. తానే స్వయంగా డిజైన్ చేసి తయారు చేసిన ఎలక్ట్రిక్ బైక్‌పై పార్లమెంట్‌కు వచ్చి పర్యావరణహిత రవాణా అవసరాన్ని చాటిచెప్పారు. వాహనాల వల్ల ఉద్గమించే కార్బన్ ఉద్గారాలే ఢిల్లీలో వాయు కాలుష్యానికి ప్రధాన కారణమని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ద్వారా ఇంధన వినియోగం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. ప్రజాప్రతినిధులు ముందుండి మార్పుకు దారితీయాలని, ప్రజలంతా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. తానే తయారు చేసిన ఎలక్ట్రిక్ బైక్‌తో పార్లమెంట్‌కు రావడం ద్వారా స్వదేశీ సాంకేతికత, ఆవిష్కరణలు, యువత నైపుణ్యాల ప్రోత్సాహం ఎంత ముఖ్యమో కూడా ఆయన వివరించారు. ఎంపీ వంశీకృష్ణ చేపట్టిన ఈ వినూత్న చర్య రాజకీయ వర్గాల్లోనే కాకుండా ప్రజల్లోనూ విస్తృత చర్చకు దారితీస్తోంది.

## ప్రతి జిల్లాలో సర్పంచుల కోసం లీగల్ సెల్ ఏర్పాటు

**కరీంనగర్ :** రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. "మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం" అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన ఫైనాన్స్ కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు.కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బిఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెస్‌ని కాపాడలేకపోయారని కేటీఆర్ అన్నారు. సర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే, గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పంచాయతీరాజ్ చట్టం, విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. మిగిలిన విడత ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు కష్టపడి గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. దేశ జనాభాలో కేవలం 3 శాతం ఉన్న తెలంగాణ, కేంద్రం ప్రకటించిన ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో 30 శాతం కైవసం చేసుకుందని, ఇది కేసీఆర్ పాలన దక్షతకు నిదర్శనమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రికార్డును దేశంలో ఏ రాష్ట్రం కూడా సాధించలేదని అన్నారు.

## కూకుట్ పల్లిలో వైసీపీ ధర్నాలు

**కరీంనగర్ :** వైఎస్ఆర్‌సీపీ తెలంగాణలో రాజకీయాలు చేస్తోంది. అయితే తెలంగాణ మొత్తం కాదు. హైదరాబాద్‌లోనే. అంటే.. హైదరాబాద్ మొత్తం కూడా కాదు. కూకట్ పల్లిలో మాత్రమే .. ఇంకా చెప్పాలంటే.. కూకట్ పల్లిలో ఓ ఏరియాలో మాత్రమే వైసీపీ రాజకీయాలు చేస్తోంది. వైఎస్ఆర్ విగ్రహం ఉన్న చోట తరచూ ధర్నాలు చేస్తున్నారు. సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపడుతున్నారు. అయితే అక్కడ ధర్నాలు చేసేది.. సంతకాలు సేకరించేది తెలంగాణ రాజకీయాల కోసం కాదు.. ఏపీ రాజకీయాల గురించే. కాస్త విచిత్రంగా ఉన్నా వైసీపీ.. ఏపీ రాజకీయాలను హైదరాబాద్‌లో చేస్తోందని అర్థం చేసుకోవచ్చు. కేపీహెచ్‌బీలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైసీపీ అధికార ప్రతినిధి షర్మిల, కారుమూరి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్.. మరికొంత మంది కలిసి ధర్నా చేశారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడిపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని.. అన్యాయంగా జైలుకు పంపుతోందని .. వెంటనే విడుదల చేయాలని ఈ ధర్నా చేశారు. పిన్నెల్లి అరెస్టుకు..కూకట్ పల్లికి సంబంధం లేదు కానీ.. వైసీపీ నేతలు అక్కడ ధర్నా చేసేశారు. సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ముందే అదే ప్రాంతంలో ఏపీలో వైసీపీ చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమాన్ని నిర్వహించారు. ఏపీలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్నారంటూ కోటి సంతకాలను వైసీపీ సేకరించింది. ఏపీతో పాటు హైదరాబాద్ లోనూ ఈ కార్యక్రమాన్ని వైసీపీ నిర్వహించింది. శ్యామల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కూడా వచ్చారు. అప్పుడే చాలా మంది ఏపీలో రాజకీయానికి తెలంగాణలో సంతకాలు సేకరించడం ఏమిటని సెటైర్లు వేశారు. ఇప్పుడు పిన్నెల్లిని అరెస్టు చేయడంతో మరోసారి ఆయన కోసం అక్కడే ధర్నా చేశారు. అయితే వైసీపీ నేతల తీరు మాత్రం కొంత మందికి విచిత్రంగా ఉంది. ఏపీ రాజకీయాల కోసం కూకట్ పల్లిలో వైసీపీ బ్రాంచ్ ను ప్రారంభించారని సెటైర్లు వేస్తున్నారు. వైసీపీ అధికార ప్రతినిధిగా ఉన్న శ్యామలతో పాటు కారుమూరి వెంకటరెడ్డి, మరికొంత మంది వైసీపీ నేతలు కూకట్ పల్లిలో నివాసం ఉంటారు. వారు ప్రతి దానికి హైదరాబాద్ నుంచి ఏపీకి వెళ్లి ధర్నా చేయడం సమయం వృధా అని.. కూకట్ పల్లిలోనే వైఎస్ఆర్ విగ్రహం వద్ద ధర్నాలు చేసి.. సోషల్ మీడియాలో, మీడియాలో ప్రచారం చేసుకుంటే సరిపోతుందని అనుకుంటున్నారు. అందుకే .. కూకట్ పల్లిలో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని చెబుతున్నారు. షార్ట్ కట్ రాజకీయాలు అంటే ఇవేనని.. వారి తీరు నచ్చని వారు సెటైర్లు వేస్తున్నారు.

## కవిత ఆరోపణలు...

**ఐడీపీఎల్ భూములపై విచారణకు ఆదేశం**

**హైదరాబాద్ :** నగరంలోని కూకట్‌పల్లిలోని సర్వే నంబర్ 376లో ఉన్న, రూ. 4 వేల కోట్ల విలువైన ఐడీపీఎల్ భూములపై తెలంగాణ ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఈ భూముల కబ్జా విషయంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పరస్పరం ఆరోపణలు చేసుకోవడం తెలిసిందే. మాధవరం కృష్ణారావు భూములు కబ్జా చేశారని, ఎన్నో అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారని జాగృతి జనం భాటలో భాగంగా మాజీ ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో దీనిపై స్పందించిన తెలంగాణ ప్రభుత్వం విలువైన ఐడీపీఎల్ భూముల కబ్జా ఆరోపణలపై సమగ్ర విచారణకు నిర్ణయం తీసుకుంది. కూకట్‌పల్లిలోని రూ. 4 వేల కోట్ల విలువైన ఐడీపీఎల్ భూములపై తెలంగాణ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

# డేంజర్ జోన్‌లో 'రామ్ పోతినేని' కెరీర్.. హిట్ పడాల్సిందే!



టాలీవుడ్ హీరో రామ్ పోతినేని సరైన విజయం కోసం ఏడేళ్లుగా ఎదురుచూస్తున్నాడు. ఇస్మార్ట్ శంకర్ (2019) విజయం తర్వాత తనకు సరైన హిట్ దక్కలేదు. రెడ్, రొమాంటిక్, ది వారియర్, స్కంద వంటి సినిమాలు వచ్చినప్పటికీ ఏదీ కూడా ప్రేక్షకులను మెప్పించలేదు. రీసెంట్‌గా విడుదలైన ఆంధ్రా కింగ్ తాలుకా మూవీకి పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. కానీ, పట్టుమని రెండు వారాలైన గట్టిగా థియేటర్స్‌లో రన్ కాలేకపోయింది. ప్రస్తుతం రామ్ 40ఏళ్లకు దగ్గర్లో ఉన్నాడు. కొద్దిరోజులుగా తన పెళ్లి వార్తలు కూడా సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే తన సినీ కెరీర్ కూడా పెద్దగా చెప్పుకునే విధంగా లేదు. ఇలాంటి సమయంలో ఆయన నిర్ణయం ఎటూ అనేది తేల్చుకోవడం కాస్త కష్టమే అని చెప్పాలి. స్కంద వంటి మాస్ సినిమాను కూడా జనం చూడలేదు. డబుల్ ఇస్మార్ట్ అని చెప్పినా సరే థియేటర్ వైపు ప్రేక్షకులు చూడలేదు. సరే అని ఆంధ్రా కింగ్ తాలుకా అంటూ కొత్త ప్రయత్నం చేస్తే పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. కానీ, ప్రేక్షకులు లేరు. దీనికి కారణం తనకంటూ ఒక ఫ్యాన్ బేస్‌ను క్రియేట్ చేసుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యాడు. ఈ మూవీ కోసం మైత్రి లాంటి పెద్ద నిర్మాణ సంస్థ భారీ పెట్టుబడి పెట్టింది. చివరకు నష్టాలను చూసింది. ఇప్పుడు రామ్ ఎలాంటి సినిమా తీస్తే జనాలు చూస్తారనే క్లారిటీ కూడా లేదు. కథ పరంగా ఎలాంటి జోనర్ టచ్ చేసినా సరే.. ఫెయిల్యూర్ వెంటాడుతూనే ఉంది. ఆంధ్రా కింగ్ తాలుకా మూవీకి మంచి టాక్ వచ్చింది. కానీ, అనుకున్నంత రేంజ్‌లో కలెక్షన్స్ లేవు. వరుస పరాజయాల కారణంగా తన సినిమాలకు థియేటర్ మార్కెట్ చాలా వరకు పడిపోయింది. 20 ఏళ్లకు పైగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న ఒక హీరోకు కనీసం రూ. 20 కోట్లు కలెక్షన్స్ కూడా రాకుంటే పరిస్థితి అర్థం అవుతుంది. ఇలాంటి సమయంలో ఓటీటీ మార్కెట్ సంగతి ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. వార్2తో ఎన్టీఆర్, గేమ్ ఛేంజర్ చిత్రంతో రామ్ చరణ్ కూడా దారుణమైన ట్రోలింగ్ ఎదుర్కొన్నారు. కానీ, వారికి బలమైన ఫ్యాన్ బేస్ ఉంది. దీంతో త్వరగానే బౌన్స్‌బ్యాక్ అయ్యే ఛాన్స్ ఉంది. అయితే, రామ్ పోతినేనికి బలమైన కథతో పాటు సరైన దర్శకుడు దొరికితేనే నిలదొక్కుకునే అవకాశం



## సంక్రాంతికి ప్రభాస్ 'రాజాసాబ్'.. మూడు గంటల నిడివి హాట్ టాపిక్‌గా మారిందా?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'రాజాసాబ్' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అయితే ఈ సినిమాపై మొదటి నుంచి మిశ్రమ అంచనాలే నెలకొన్నాయి. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడటం, విడుదలైన టీజర్, ట్రైలర్‌లు పెద్దగా ఇంపాక్ట్ చూపించకపోవడంతో ప్రేక్షకుల్లో, ముఖ్యంగా అభిమానుల్లో కూడా హైప్ అంతగా కనిపించడం లేదు. ఇదిలా ఉండగా, తాజాగా రాజాసాబ్ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర సమాచారం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న ఈ హారర్ కామెడీ చిత్రం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. అయితే షూటింగ్ సమయంలో తీసిన మొత్తం ఫుటేజ్‌ను కలిపితే దాదాపు నాలుగు గంటలకు పైగా వచ్చిందని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. దీంతో ఎడిటింగ్ టేబుల్‌పై భారీ కత్తెర పడినట్లు తెలుస్తోంది. ఎంత ఎడిటింగ్ చేసినా సినిమా నిడివి మూడు గంటల 15 నిమిషాల కంటే తక్కువకు రావడం కష్టమయ్యిందట. చివరికి దర్శకుడు మారుతి, ప్రభాస్ కలిసి చర్చించుకుని మూడు గంటల 10 నిమిషాల నిడివి వద్ద ఫైనల్ కట్‌ను లాక్ చేసినట్లు సమాచారం. 'రాజాసాబ్' ఒక హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ కావడంతో పాటు ప్రభాస్%-%హీరోయిన్లపై పాటలు, కామెడీ ట్రాక్స్ ఎక్కువగా ఉంటాయని టాక్. ఇలాంటి జానర్ సినిమాకు మూడు గంటల పది నిమిషాల నిడివి ప్రేక్షకులను థియేటర్లలో కూర్చోబెట్టగలదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒకప్పుడు ఎన్టీఆర్, ఏఎన్నార్ కాలంలో నాలుగు గంటలు, మూడున్నర గంటల సినిమాలు సాధారణంగా ఉండేవి. కానీ ఇప్పటి ప్రేక్షకుల అభిరుచులు పూర్తిగా మారిపోయాయి. గత కొంతకాలంగా మళ్లీ మూడు గంటలకు పైగా నిడివి ఉన్న సినిమాలు వస్తున్నప్పటికీ, అవి కంటెంట్ బలంగా ఉన్నప్పుడే ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. రాజాసాబ్ సినిమాపై ప్రస్తుతం ఫ్యాన్స్ కూడా పెద్దగా అంచనాలు పెట్టుకోవడం లేదు. అయినప్పటికీ ప్రభాస్ స్టార్ పవర్, సంక్రాంతి సీజన్ అడ్వాంటేజ్ కలిసి వస్తే సినిమా ఎలా నిలబడుతుందో చూడాలి. ముఖ్యంగా మూడు గంటల నిడివి ప్రేక్షకుల సహనాన్ని పరీక్షించనుందా? లేక మారుతి కథనం, ప్రభాస్ కామెడీ టైమింగ్‌తో టైమ్ ఫ్లై అయిపోతుందా? అన్నది రిలీజ్ తర్వాతే తేలాల్సి ఉంది. మొత్తానికి, సంక్రాంతికి రాబోతున్న 'రాజాసాబ్' సినిమా నిడివి ఇప్పుడు కొత్త చర్చకు తెరలేపింది. ఈ మూడు గంటల ప్రయాణం ప్రభాస్ ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ అవుతుందా? లేక భారంగా మారుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది.

## 'నన్ను మీరే కాదు... ఎవ్వరూ పట్టుకోలేరు'




అమ్మిత్ రావ్, పర్వేజ్ సింబా, ప్రకాశ్ తుమినాడ్, రవి భట్, సంగీత లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'జిన్'. చిన్మయ్ రామ్ దర్శకత్వంలో నిఖిల్ ఎం. గౌడ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 19న రిలీజ్ కానుంది. 'జిన్ అనేది ఉండుంటే ఒకసారి వచ్చి నా చేతిని టచ్ చేయాలి, నన్ను మీరే కాదు... ఎవ్వరూ పట్టుకోలేరు' అనే డైలాగ్స్ ట్రైలర్‌లో ఉన్నాయి. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు అతిథిగా హాజరైన నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ%-% "థియేటర్స్‌లో కరెక్ట్‌గా భయపెడితే ఆడియన్స్ హారర్ చిత్రాలను ఆదరిస్తారు" అన్నారు. "జిన్' ట్రైలర్ నచ్చింది" అన్నారు సోహెల్ మాట్లాడుతూ .. 'తెలుగు ఆడియెన్స్ అన్ని భాషల చిత్రాల్ని, అన్ని భాషల టెక్నీషియన్లను ఆదరిస్తుంటారు. 'జిన్' ట్రైలర్ నాకు చాలా నచ్చింది. స్పూకీ వరల్డ్ అనే ట్యాగ్ లైన్ బాగుంది. జిన్‌లో గుడ్ జిన్ ఉంటుంది.. బ్యాడ్ జిన్ ఉంటుంది. ట్రైలర్ చూస్తే ఇది బ్యాడ్ జిన్ గురించి చెబుతున్నట్టుగా కనిపిస్తోంది. దర్శక, నిర్మాతలకు మంచి విజయం దక్కాలి. డిసెంబర్ 19న ఈ మూవీని అందరూ చూడండి' అని అన్నారు. దర్శకుడు చిన్మయ్ రామ్ మాట్లాడుతూ .. "మా 'జిన్' కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా అందరినీ సపోర్ట్ చేసేందుకు డబ్బులు పెట్టి నిర్మించిన నిఖిల్ గారికి థాంక్స్. మా చిత్రం డిసెంబర్ 19న రిలీజ్ అవుతోంది. ఆడియెన్స్ అందరూ మా మూవీని చూడండి. మీరు పెట్టే డబ్బులకు సరిపడా ఎంటర్టైన్మెంట్ ఇస్తామ'ని అన్నారు.

## నాకు ఎవరితోనూ పెళ్లి కాలేదు'.. రూమర్స్‌పై మెహరీన్ ఫైర్..!



టాలీవుడ్ హీరోయిన్ మెహరీన్ ఫిర్జాదా గురించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేదు. కృష్ణగాడి వీర ప్రేమగాథ మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ పలు సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. వెంకీమామ, వరుణ్ తేజ్ నటించిన ఎఫ్2, ఎఫ్3 సినిమాలతో అభిమానులను మెప్పించింది. అంతేకాకుండా రాజా ది గ్రేట్ చిత్రంలో రవితేజ సరసన కనిపించింది. అయితే సినీతారలపై రూమర్స్ రావడం సహజం. డేటింగ్, పెళ్లి అంటూ ఎప్పుడో ఒకసారి రూమర్స్ వినిపిస్తూనే ఉంటాయి. గతంలో మెహరీన్‌పై కూడా అలాగే వదంతులు వచ్చాయి. మెగా హీరో సాయి ధరమ్ తేజ్‌తో మెహరీన్ ప్రేమలో ఉన్నారంటూ వార్తలొచ్చాయి. ఆ తర్వాత అదంతా ఫేక్ అని తేలిపోయింది. ?అప్పటి నుంచి మెహరీన్ సినిమాలతో బిజీ అయిపోయింది. అయితే తాజాగా మరోసారి మెహరీన్ పెళ్లి అంటూ వార్తలొచ్చాయి. సోషల్ మీడియాలో మరోసారి వైరల్‌గా మారాయి. దీంతో మెహరీన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎలాంటి సమాచారం లేకపోయినా ఇలాంటి వార్తలు రాయడం చూస్తుంటే వింతగా అనిపిస్తోందని ట్వీట్ చేశారు. కేవలం డబ్బుల కోసం పనికిమాలిన వార్తలతో జర్నలిజం పూర్తిగా దెబ్బతినిందని మెహరీన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ విషయంపై రెండు ఏళ్లుగా మౌనంగా ఉన్నానని.. నిరంతరం ఇలాంటి వేధింపుల కారణంగా ఈ రోజు మాట్లాడాల్సి వస్తోందని అన్నారు. తాను ఎవరో ఓ వ్యక్తిని పెళ్లి చేసుకున్నట్లు రాశారని మెహరీన్ ఆవేదన వ్యక్తం చేసింది. తాను ఎప్పుడు కలవని వ్యక్తితో పెళ్లయిందని రాయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించింది. నాకు ఇప్పటి వరకు ఎవరితోనూ పెళ్లి కాలేదు.. నన్ను నమ్మండి అంటూ పోస్ట్ చేసింది. నేను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు.. ఈ ప్రపంచం మొత్తానికి తెలిసేలా చేసుకుంటానని మెహరీన్ ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ ట్వీట్‌తో మెహరీన్ పెళ్లి రూమర్స్‌కు ఇక చెక్ పడినట్లే.

## హైప్ లేని చిరు 'విశ్వంభర'.. పవర్‌ఫుల్ టీజర్‌ని ప్లాన్ చేస్తున్న మేకర్స్




మెగాస్టార్ చిరంజీవి డ్రీమ్ ప్రాజెక్ట్‌గా భావిస్తున్న అడ్వెంచర్ ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' వాయిదా పడిన విషయం తెలిసిందే. రెండేళ్ల క్రితం భారీ అంచనాల మధ్య ప్రారంభమైన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ముందుగా ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా విశ్వంభర సినిమా టీజర్‌ను కూడా విడుదల చేశారు. ఈ టీజర్‌లో నాసిరకం విజువల్స్ ఉండడంతో అభిమానుల నుంచి పెద్దఎత్తున్న విమర్శలు వచ్చాయి. దీంతో ఈ సినిమా %ఎఖీశ%పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అద్భుతమైన విజువల్ ఫీస్ట్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం 2026 సమ్మర్లో విడుదలయ్యే అవకాశం ఉంది. ఇప్పటివరకు, 'విశ్వంభర'పై సాధారణ ప్రేక్షకులు, మెగా ఫ్యాన్స్ నుంచి ఆశించిన స్థాయిలో ఆసక్తి కనిపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సినిమాపై అంచనాలను భారీగా పెంచేందుకు మేకర్స్ త్వరలోనే పవర్‌ఫుల్ టీజర్ను విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ సినిమాతో స్టార్ హీరోయిన్ త్రిష చాలా ఏళ్ల తర్వాత తెలుగు చిత్ర పరిశ్రమలోకి రీ-ఎంట్రీ ఇవ్వనుంది. గతంలో తెలుగులో స్టార్ హీరోలతో అనేక హిట్ చిత్రాల్లో నటించిన త్రిష, కొంతకాలంగా పూర్తిగా తమిళ సినిమాలకే పరిమితమైంది. మెగాస్టార్‌తో ఆమె జోడీ కట్టడంపై ఫ్యాన్స్ ప్రత్యేకంగా ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం చిరంజీవి నటిస్తున్న మన శంకర్ వర ప్రసాద్ గారు చిత్రం విడుదలైన తర్వాతే, విశ్వంభర ప్రమోషన్స్‌ను భారీ ఎత్తున ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com